స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 16 సంచిక 205 * హైద్రాబాదు 4—8—1963 ఆదివారం * 6 పేజీలు 10 నయాపైసలు

కాంగ్రెసు కీచులాటలకు అల్టిమేటం

ఇందోరు, ఆగస్టు 3: కాంగ్రెసువాదులు ఒకరినొకరు బహిరంగంగా దూషించుకుంటూ తమ విభేదాల ద్వారా సమస్యను రచ్చకెక్కించే ప్రయత్నాలు విరమించాలని కేంద్ర పార్లమెంటరీ బోర్డు కావించిన ఆదేశాన్ని ఎవరు ఉల్లంఘించినప్పటికీ వారెంత గొప్పవారైనా ఘటికులైనా తీవ్రచర్యలు తీసుకోబడగలవని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహాదరుశాస్త్రి నేడిక్కడ స్పష్టపరిచారు. వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు కీచులాటలపట్ల ప్రధాని చాలా చికాకు చెందుతున్నారనీ త్వరలో ఆయన ఈ విషయాలపై కొన్ని నిర్ణయాలు తీసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు.

అద్భుతమైన చికిత్స

దురభ్యాసాలకులోనై ధాతునష్టం చెంది, దాంపత్యసౌఖ్యం అనుభవించలేనివారు 15 నపై స్థాంపుదుంపు, సంప్రదించండి.

డాక్టర్ - ఎ. పూర్ణచంద్రరావు, N.D.F.N.F.U. (Ceylon)
సెక్సుస్పెషలిస్టు
నాగేశ్వరరావుపేట పంటుబజారు
గాంధీనగరం — విజయవాడ. 3.

సరిహద్దుల్లో పరిస్థితులపై కొలంబో రాజ్యాల మౌనం

మాస్కో ఒప్పందంపై ఇండియా సంతకం

అణ్వస్త్ర నిషేధాన్ని ప్రతిపాదించిన తొలిరాజ్యం హోదాలో: మాస్కోకు హోం, రస్కుల చేరిక

మాస్కో, ఆగస్టు 3

రష్యా, అమెరికా, బ్రిటన్ల అధికార ప్రతినిధులు సోమవారం నాడు సంతకాలుంచే అణ్వస్త్ర నిషేధపుపాక్షిక ఒప్పందము పై ఈనెల 8న భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ కూడా సంతకం చేస్తారు. తొమ్మిదేళ్ళ క్రితం భారత ప్రధాని అగ్రరాజ్యాలకు తొలిపర్యాయంగా కావించిన విజ్ఞప్తికి ఫలితంగా సమకూరిన ఈ ఒప్పందాన్ని తదితర తొలి రాజ్యంగా ఆహ్వానించి సంతకం ఉంచనున్న తొలి రాజ్యం కూడా భారత దేశమే,

అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్, బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి లార్డు హోమ్ అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందంపై సోమవారం నాడు సంతకాలు చేయడానికి నేడిక్కడికి వచ్చారు.

ఈ అణ్వస్త్ర పరీక్షల నిషేధము ఒప్పందంపై సంతకాలు జరిగే ఉత్సవానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శితోపాటు కృశ్చేవ్ హోదరు రాగలరని తెలుస్తున్నది.

పాశ్చాత్య దేశాల సంబంధాలపై వచ్చే వారం జరిగే త్రైపాక్షిక చర్చలలో కృశ్చేవు వ్యక్తిగతంగా ప్రధాన పాత్రను వహించగలరని ఆశిస్తున్నారు.

అమెరికా, బ్రిటిష్ ప్రతినిధివర్గాలు రేపు చర్చలు జరిపి, వచ్చే వారంలో చేయవలసిన కార్యక్రమాన్ని రూపొందించుకోగలవని భావిస్తున్నారు.

సోవియట్ యూనియన్ తో మెలగవలసిన తీరుపై ఒకవిధమైన ఒప్పందానికి బ్రిటన్, అమెరికాలు రాగలవని ఆశిస్తున్నారు.

ఆకస్మిక దాడులకు వ్యతిరేకంగా రష్యా ఎట్టి చర్యలు గైకొనేది, సైనిక బడ్జెట్ తగ్గించే విషయం, తదితర కీలక సమస్యలపై చర్చలు జరుగగలవని తెలుస్తున్నది.

రాష్ట్రపతితో శ్రీ వావిలాల సమావేశం

నదీజలాలు, అధికధరలు, పన్నులు మున్నగు సమస్యలపై ఆందోళన వ్యక్తీకరణ

హైద్రాబాద్, ఆగస్టు 3

కృష్ణా- గోదావరీ నదీజలాల విషయమై నిర్ణయాన్ని తిరిగి పరిశీలించడానికి కేంద్ర ఇరిగేషన్ మంత్రి డా॥ కె. ఎల్. రావు మహారాష్ట్ర ప్రభుత్వానికి హామీ యిచ్చినట్లు వెల్వడిన వార్తలపట్ల శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ.) నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు తమ ఆందోళనను వ్యక్తపరిచారు.

ధరల పెరుగుదల, భారీ పన్నులు, నిరుద్యోగ పరిస్థితులను గురించి ప్రజల కష్టనష్టాలను కూడా ఆయన రాష్ట్రపతికి నేడు నివేదించారు.

సిద్దిపేట బేసిక్ పాఠశాల విద్యార్థి మంత్రి మండలి

సిద్దిపేట, ఆగస్టు 3

సిద్దిపేట బేసిక్ ట్రేనింగ్ పాఠశాల విద్యార్థి మంత్రి మండలి ఎన్నికలు శ్రీ రామచంద్రారావు [ఉపాధ్యాయుల] ఆధ్వర్యమున జరిగినవి. ఈ క్రింది వారు ఆయా పదవులకు ఎన్నుకొనబడినారు:

బి. రాజయ్య: ప్రధాన మంత్రి, ఇ. రాజిరెడ్డి: సాంస్కృతిక మంత్రి, సి. సత్యయ్య: క్రీడా మంత్రి, పి. కిష్టయ్య: ఆర్థిక మంత్రి, జి. రుద్రయ్య: గ్రామసంబంధ మంత్రి, టి. రామయ్య ఆరోగ్యశాఖ మంత్రి.

ఉద్యోగ సౌకర్యాల దృష్ట్యా విద్యా విధానం

పరిశీలనకు ప్రత్యేక సంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

ఉద్యోగ సదుపాయాల దృష్ట్యా విద్యా విధానాన్ని పరిశీలించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక సంఘాన్ని నెలకొల్పింది. ప్రణాళికా రచనా సంఘం (విద్య) సభ్యులు ప్రొఫెసరు యం. యస్. థాకర్ ఈ సంఘం అధ్యక్షులు: సభ్యులు: శ్రీ పి. యన్. కిర్పాల్ డాక్టర్ సి. డి. దేశముఖ్, శ్రీ జి. డి. బిర్లా, శ్రీ జి. కె. చండీరమణి, శ్రీ అబ్దుల్ ఖ్వాదిర్, శ్రీ రంచోడు ప్రసాద్, శ్రీ వి. కె. రామస్వామి, శ్రీ పీతాంబర్ పంత్, శ్రీ ఐ. జి. పటేల్, శ్రీ ఆర్. ఎ. గోపాలస్వామి, శ్రీ ఎ. సి. దేవగౌడ.

విద్యారంగం వివిధ స్థాయిలలోనూ తయారవుతున్న విద్యావంతుల సంఖ్యకూ, ఉద్యోగ కల్పన అవకాశాలకూ గల సంబంధాలను పరిశీలించడం, ఆ రెండూ సక్రమమయిన పద్ధతిలో నిర్వహించడానికి చర్యలు సూచించడం, విద్యావంతులకు ఉద్యోగ సౌకర్యాల కల్పనకు అవసరమయితే వ్యవస్థీకృతమయిన యంత్రాంగాన్ని నెలకొల్పే విషయములో సూచనలు చేయడం ఈ సంఘం పరిశీలించే అంశాలు.

పాటిల్ రాజీనామా ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3

నిన్న తాను ప్రధానమంత్రికి సమర్పించిన రాజీనామాను ఆమోదించే విషయమై వొత్తిడి తీసుకరాకూడదని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన హైద్రాబాద్ లో ఉన్న రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణతో కూడా ఫోన్ మీద మాట్లాడారు.

నేటి ఉదయము ప్రధానమంత్రివద్ద నుండి వచ్చిన ఒక సందేశము ఫలితముగానే పాటిల్ ఈ నిర్ణయము గైకొన్నట్లు తెలుస్తున్నది.

దక్షిణ మండలంలో ఆహార పరిస్థితిపై రేపు హైద్రాబాదులో జరిగే దక్షిణాది ముఖ్యమంత్రుల సమావేశానికి తాను హాజరు కావలసిన కార్యక్రమాన్ని పూర్తిచేసుకోడానికి పాటిల్ ఇప్పుడు నిర్ణయించుకున్నారు.

తన హైద్రాబాద్ కార్యక్రమాన్ని పాటిల్ నిన్న రద్దుచేసుకున్నారు.

శ్రీ స్వర్ణసింగునుండి రైల్వేమంత్రిత్వశాఖ స్వీకరించ వలసిందిగా ప్రధాన మంత్రి చేసిన సూచన ఫలితముగా పాటిల్ తన రాజీనామా సమర్పించారు.

అయితే నేడు ప్రధాన మంత్రి పాటిల్ కు వ్రాసిన లేఖలో స్వర్ణసింగు మంత్రిత్వశాఖ స్వీకరించే విషయమై తాను పొరపడి చేయనని నెహ్రూ వ్రాసినట్లు తెలుస్తున్నది.

సాధారణంగా ముఖ్యులు పోర్టుఫోలియోల పునర్విభజన జరిగితే ఈ పోర్టుఫోలియో మార్పిడికి శ్రీ పాటిల్ అంగీకరించే వారేగాని ఇప్పుడు ఆహార శాఖను గురించి ప్లానింగ్ శాఖ విమర్శలు చేస్తున్న తరుణంలో పోర్టుఫోలియో మార్పు అంటే తన కృషిపై అసామర్థ్యాన్ని ఆరోపించినట్లేఅవుతుందనే భావంతో శ్రీ పాటిల్ రాజీనామా తలపెట్టినట్లు అంటున్నారు.

భోపాల్ కర్మాగారం నుండి ఎలక్ట్రిక్ రైళ్ళకు పరికరాలు

భోపాల్, ఆగస్టు 3

భోపాల్ లోని భారీ విద్యుత్పరికరాల కర్మాగారంనుండి తయారైన మొదటి ఎలక్ట్రానికుట్రాక్షన్ కంట్రోలు పరికరాల ఐదుసెట్లను పశ్చిమ, సెంట్రల్ రైల్వేలలోని ఎలక్ట్రిక్ రైళ్ళ వాడకానికై ఈ ఉదయం లాంఛనప్రాయంగా విడుదలచేశారు.

ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. సుబ్బయ్య ఈ 1500 వోల్టుల డి. సి. ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ సెట్లను ఈసమావేశంలో అందజేశారు

చైనా దండయాత్ర చేసిన సంగతే తెలియని గ్రామస్థులు

హైద్రాబాదు, ఆగస్టు 3

హైద్రాబాదు నగరానికి 10-15 మైళ్ల దూరంలోనే ఉన్న గ్రామాల వారికే కొందరికి అసలుమనదేశంమీద చైనా దండయాత్రచేసిన సంగతే తెలియదు!

ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం శాఖ విద్యార్థులు- దేశంలో ప్రప్రథమ ప్రయోగముగా-నిర్వహించినగ్రామస్థుల ఇంటర్వ్యూలను బట్టి తెలిసిన అంశాలను 'గ్రామస్థులు: వార్తలు ఒక అసాధారణ అధ్యయనం" అనేపేరుతో సర్వే నివేదికను అందచేశారు. దాదాపు 50మంది గ్రామస్థులతో వారు మాట్లాడారు. ఒక గ్రామస్థుడు ప్రధాని శ్రీ నెహ్రూ ఒక పంచాయతీ సమితి అధ్యక్షుడని చెప్పాడు. వార్తా పత్రికలు, రేడియోల కన్న రచ్చబండ ముచ్చట్లే వాళ్ళకు బాగుంటాయట, రేడియో అంటే ఒక వినోద సాధనమనే వారి అభిప్రాయం. రేడియో వార్తా ప్రసారాల్లో సగం మాత్రమే వారు అర్థము చేసుకోగలుగుతున్నారట.

కమ్యూనిస్టుల విడుదలకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సేన్ షరతు

కలకత్తా, ఆగస్టు 3

చైనాతోపొత్తుకల్పదని దేశరక్షణకు భద్రతకు భంగకరముగా ప్రవర్తించరన్ననమ్మకం తనకుకుదిరితేనే కమ్యూనిస్టులనందరినీ విడుదల చేయడానికి తన ప్రభుత్వం సిద్ధంగా ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ వెల్లడించారు.

పశ్చిమబెంగాల్ లోని కమ్యూనిస్టులలో కొందరు చైనా అనుకూలురు, మరికొందరు రష్యా అనుకూలురు ఉన్నారనీ, వారికి సంబంధించిన వివరాలు, పత్రాలు తనవద్ద ఉన్నాయనీ ముఖ్యమంత్రి చెప్పారు.

రక్షణ స్తోమతను పెంచుకోవలసిందే

ఎవరేమి విమర్శించినా చైనా ఛాలెంజిని ఎదుర్కోడానికే కృతనిశ్చయత: శ్రీలాల్ బహాద్దర్

ఇందోర్, ఆగస్టు 3

చైనా దండయాత్ర పరిస్థితి వల్ల ఏర్పడిన ఛాలెంజిని ఎదుర్కోడానికి భారత ప్రభుత్వం గట్టి నిర్ణయమే తీసుకొన్నందున దేశ రక్షణస్తోమతను అభివృద్ధి పరుచుకో నిశ్చయించిందనీ అందుకే సైనిక సమాయత్తతకై ఖర్చు రెట్టింపు చేసుకున్నదనీ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు. అదనపు పన్నులభారం భరించక తప్పదు. ప్రభుత్వం ప్రజావిమర్శలకు గురిఅయినా సరేననుకొని దేశ రక్షణకై కావిస్తున్న కృషిని అమెరికా బ్రిటన్ మున్నగు విదేశాలు ప్రసుతించాయని ఆయన చెప్పారు.

పన్నులకు బదులు చేయగలదొక్కటే, ఏ అగ్రరాజ్యకూటమిలోనైనా చేరడం. ఇది ఆత్మగౌరవానికి స్వాతంత్ర్యానికి భంగకరం. మనప్రధాని చెప్పినట్లు అగ్రరాజ్యాల ధర్మం బడుగు రాజ్యాలను అభివృద్ధికి తేవడం అని శ్రీ లాల్ బహద్దర్ అన్నారు ప్రభుత్వ శాఖల్లోకూడా వృథావ్యయం తగ్గిస్తూ గట్టిచర్యలు తీసుకొనేందుకు కొత్త నియమ నిబంధనల్ని కేంద్రం తయారు చేస్తున్నట్లాయన వెల్లడించారుకూడా

నేడు శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి 200 మంది మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు శ్రీశాస్త్రి ఉదయం ఐ.ఏ.ఎఫ్. విమానములో ఢిల్లీ నుండి భోపాల్ చేరారు. అక్కడి నుండి ఒక మధ్యప్రదేశ్ డకోటా విమానములో ఇందోరు వచ్చారు. విమానాశ్రయంలో ఆయన విమానము దిగుతుండగా ముందుచక్రాలతోపాటు వెనుకచక్రాలు సరిగా వెలువడక విమానముకుదుపుతో దిగింది. ఎవరూ గాయపడలేదు.

విదేశీ సైనిక సహాయానికి సంయుక్త విమాన విన్యాసాల పథకానికి కమ్యూనిస్టు ఎం. పి. లు ఎత్త విమర్శించినా భారత ప్రభుత్వం తన సైనిక నిర్ణయాలను కొనసాగించడానికి కృతనిశ్చయమైందని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి తెలియజేశారు. అమెరికా బ్రిటన్ లు అందజేస్తున్న టువంటి సైనిక సహాయాన్ని జేషరతుగా ఏ దేశం అందజేసినా ఇండియా అంగీకరిస్తుందన్నారు. మళ్ళీ ఇప్పుడు చైనా సైన్యాన్ని సరిహద్దులలో కేంద్రీకరించుతున్నది. ఇప్పుడు మునుపటికన్న అధిక త్యాగాలకుమనంసిద్ధమయిఉండాలిఅని శ్రీ లాల్ బహద్దర్ పేర్కొన్నారు.

మాస్కో ఒప్పందాన్ని ప్రస్తావించి ఆయన ప్రపంచానికి భారత దేశం నేర్పిన సిద్ధాంతాను సారముగానే అణ్వస్త్రనిషేధ ఒప్పందం జరిగినట్లు కృశ్చేవ్ అన్నారన్నారు. ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్య రాజ్యమై ఉంటే ఇండియామీద అది దాడిచేయగలిగేది కాదనికూడా ఆయన ప్రసావించారు.

చైనా ఉద్దేశాలపట్ల టర్కీ ఆందోళన

ఇండియాకు అన్నివిధాలా సాయపడేందుకు అభిలాష

మదాసు, ఆగస్టు 3

తూర్పాశియారాజ్యాలపట్లముఖ్యముగా భారతదేశంపట్ల చైనా ఉద్దేశాలను గురించి టర్కీ కొంత ఆందోళన చెందుతున్నట్లు ఇండియాలోని టర్కీ రాయబారి సేపుల్లా ఎనిన్ నేడిక్కడ అన్నాడు. ఏమైనా భారత దేశంపట్ల అన్నివిధాలా జాగ్రత్తలు గైకొనబడతాయన్న ఆశాభావాన్ని ఆతడు వ్యక్తంచేశాడు,

అవసరమైతే అన్నిరకాలా సాయపడడానికి టర్కీ అభిలషిస్తున్నట్లు కూడా ఎనిన్ వెల్లడించాడు.

సిహళంలో కూడా టర్కీ రాయబారిగా నియమింపబడిన ఎనిన్ నేడు తన పరిచయపత్రాలను అందజేయడానికి కొలంబో వెళ్ళాడు.

ప్రధాని శ్రీ నెహ్రూతో రాంప్యారా చర్చలు

తనపై జరిగిన దౌర్జన్యం గురించిన దర్యాప్తు పట్ల అసంతృప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 3

గత మాసంలో కర్నాల్ లో నందులాలతో మోదబడిన పంజాబ్ ఎం. ఎల్. ఏ. శ్రీ రాంప్యారా ఈవేళ తలకు కాళ్ళకుకట్లతో, చేతికి ప్లాస్టర్ కట్టుతో స్ట్రెచర్ మీద తేడి విదేశాంగ శాఖ కార్యాలయంలో శ్రీ నెహ్రూ గదిలో ప్రవేశ పెట్టబడ్డారు. ఆయన నెహ్రూతో అరగంటమాట్లాడి తనపై జరిగిన దౌర్జన్యం గురించిన పోలీసుదర్యాప్తుపట్ల తన అసంతృప్తిని తెలిపాడు.

శ్రీ నెహ్రూ సలహాపై ఆయన ప్రధాని ప్రత్యేక ప్రయివేట్ కార్యదర్శి శ్రీ కాంను కలిసి వివరాలు కొన్ని డాక్యుమెంట్లు అందజేశాడు. పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ పై అవినీతి దుష్పరిపాలనకు చెందిన కొన్ని ఆరోపణల జాబితాకూడ ఆయన అందజేశాడని తెలుస్తున్నది.

అణ్వస్త్ర సంపూర్ణ నిషేధానికి చైనా ప్రతిపాదన

కేవలం ప్రచార ప్రయత్నమని భారతవర్గాల భావన

న్యూఢిల్లీ, ఆగస్టు 3

అణ్వస్త్రాలను ధ్వంసంచేయడము ద్వారా ప్రపంచములో సంపూర్ణ అణ్వస్త్ర నిషేధాన్ని సాధించేందుకు వివిధ దేశాధిపతుల శిఖరాగ్ర చర్చలను చైనాప్రధాని చౌఎన్ లై ఇటీవల ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదనతో ఆతడు వివిధ దేశాధినేతలకు వ్రాసినలేఖ ప్రతిఒకటి ఢిల్లీకికూడా అందజేయబడింది.

మాస్కోలో జరిగిన ఒప్పందాన్ని చైనా ప్రభుత్వం దుమ్మెత్తిపోస్తూ అదొక మోసమని వ్యాఖ్యానించింది. జెనీవాలో జరుగుతున్న 18 రాజ్యాల అణ్వస్త్ర నిషేధ సమావేశంవారు శిఖరాగ్ర చర్చలను గురించికూడా ఆలోచిస్తున్నారు కాబట్టి చైనా ప్రతిపాదనను ఇండియా ఆమోదించబోదని తెలుస్తున్నది. ఈ ప్రతిపాదన కేవలము ప్రచారానికేతప్ప నిజంగా శ్రద్ధ ఉంటే చైనాముందు మాస్కో ఒప్పందాన్ని ఆహ్వానించిఉండాల్సిందని ఢిల్లీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

విజ్ఞానులు, విద్యావేత్తల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

భారత ప్రభుత్వ వైజ్ఞానిక విధాన తీర్మానం అమలుపరగతిని సమీక్షించేందుకుగాను ప్రముఖ విజ్ఞానులు, విద్యావేత్తల సమావేశం ఈ నెల 4, 5 తేదీలలో న్యూఢిల్లీ లో జరుగుతుంది. ప్రధానమంత్రి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

ఈసమావేశం చర్చనీయాంశాలలో కొన్ని యిని:- వనరుల కేటాయింపు, శాస్త్రపరిశోధనల వ్యవస్థీకరణ, శాస్త్రజ్ఞులూ, పరిశ్రమలూ, శాస్త్రపరిశోధనలూ, విశ్వవిద్యాలయాలూ, వైజ్ఞానికరంగం, రక్షణకృషి,

కాశ్మీర్ పై సమితికి పాకిస్తాన్ ఫిర్యాదు

అక్టోబరులో సంభవమట

కరాచీ, ఆగస్టు 3

కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ ప్రభుత్వం రానున్న అక్టోబరు నెల దరిదాపుల్లో ఐక్యరాజ్య సమితికి నివేదించ వచ్చునని పాకిస్తాన్ కమ్యూనికేషన్ల మంత్రి ఖాన్. ఎ. సబూర్ నిన్న లాహోర్ లో ప్రకటించాడు.

ఇండో-పాకిస్తాన్ మంత్రులస్థాయి చర్చలు పూర్తిగా భగ్నమైన కారణాన కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ సమితికి తీసుకుపోకతప్పదని ఆతడన్నాడు.

సమితి సర్వప్రతినిధిసభలో కాశ్మీరు సమస్య పరిశీలనకు వచ్చినప్పుడు పాకిస్తాన్ ప్రతినిధివర్గనాయకుడుగా విదేశాంగమంత్రి జుల్ఫీ. ఏ. భూటో హాజరవుతాడనీ, బ్రిటన్ అమెరికాలు మధ్యవర్తిత్వాన్ని ప్రతిపాదించవచ్చుననీ, అయితే ఆ ప్రతిపాదన వివరాలు తెలియరేదే దాన్నిగూర్చి పాకిస్తాన్ ముందుగా అభిప్రాయం తెలుపజాలదనీ మరికొన్ని ప్రశ్నలకాతడు జవాబిస్తూ తెలిపాడు.

చైనా భూభాగాన్ని భారత సైన్యాలు అతిక్రమిస్తున్నాయట

పెకింగ్, ఆగస్టు 3

పశ్చిమ రంగంనుండి తూర్పురంగం వరకూ చైనా సరిహద్దు భూభాగములోనికి భారత సైన్యాలు అక్రమంగా చొచ్చుకరావడం ఇటీవల ఎక్కువైనదని ఆరోపిస్తూ చైనా ఇండియాకు ఆక్షేపణను తెలియచేసినదని నవ చైనా వార్తాసంస్థ నిన్న ప్రచురించినది.

ప్రతిపక్ష నాయకులతో శ్రీ నెహ్రూ సమావేశం

ఆగస్టు 11 న ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 3

పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులను ఆగస్టు 11 న కలుసుకోడానికి ప్రధాని శ్రీ నెహ్రూ నేడు నిర్ణయించారు. సరిహద్దులో తాజా పరిస్థితులన్ని గురించి ఆయన వారితో సమాలోచిస్తారు.

భూటాన్ ప్రధాని జిగ్మీడోర్జీ నేడు ప్రధానిని కలిశారు.

దేవులి శిబిరములోఉన్న చైనా వారంతా స్వదేశానికి వెళ్ళిపోదలిచారు కనుక మూడుజట్లుగా వారిని పంపివేయడం పూర్తయిందనీ ఇక ముందు భారీయెత్తున చైనావారిని స్వదేశానికి పంపడం ఉండబోదనీ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ హేంబారువాతో ప్రధాని నెహ్రూ ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 3

సరిహద్దుల్లో చైనా సేనలు మునుపటికన్న గట్టి యెత్తున కేంద్రీకరించ బడ్డాయనీ 20కిలో మీటర్ల నిష్పత్తి ప్రాంతంలో చైనా సివిల్ స్థావరాలను ఏర్పాటు చేసిందనీ అయినా వాటికి మద్దతుగా సైనికులు నిలుపబడారనీ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ తనను కలిసిన పి, ఎస్. పి. సభ్యుడు శ్రీ హేంబారువాకు చెప్పారు, సరిహద్దులలోని ప్రస్తుత పరిస్థితిపై కొలంబో రాజ్యాలకు భారత ప్రభుత్వం తెలియ బరిచింపటగాని ఇంకా ఎట్టి జవాబురానేలేదని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు,

శ్రీ హేంబారువా ఇటీవల సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. ఆయన నేడు శ్రీ నెహ్రూను కలిసి 50 నిమిషాలు మంతనాలు జరిపారు.

ప్రస్తుతం చైనా దండయాత్రా ప్రమాదం ఉన్నదాఅని శ్రీ బారువా ప్రశ్నించగా "ఈ వాతావరణంలో ఇరువర్గాల వారికీ కష్టమే" అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారట.

సిహళ న్యాయమంత్రి ఎ. బి. పెరీరా సరిహద్దులలో చైనా సేనల కేంద్రీకరణవార్త అబద్ధమంటూ చేసిన ప్రకటనను గూర్చి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ "పెరీరా ప్రకటనే అబద్ధం, బహుశా ఆయన పెకింగ్ లో రాయబారిగా ఉంటూ విన్నదే కొలంబోలో కూడా వల్లించి ఉంటాడు", అని అన్నట్లు శ్రీ బారువా అన్నారు.

డా॥ స్టీఫెన్ వార్డ్ మృతి

ప్రొపూమో-కీలర్ ప్రణయోదంతంద్వారా రచ్చకెక్కిన వ్యక్తి

లండన్, ఆగస్టు 3

లండన్ మహానగరంలో పైఅంతస్తులలోని పెద్దలతోనూ చిన్న అంతస్తులలోని వారకాంతలతోనూ సన్నిహితుడై ఉంచుకొని తార్పుడు వృత్తిని అవలంబించి బ్రతుకుతున్నాడన్న ఆరోపణపై విచారించబడి దోషిగా నిర్ణయించబడిన డా॥ రచయిత, చిత్రకారుడగు స్టీఫెన్ వార్డు ఈ రాత్రి 8-20 లకు చనిపోయాడు,

బ్రిటిష్ మాజీ యుద్ధమంత్రి ప్రొపూమో, అందాలవనితాంత కిస్టీన్ కీలర్ల ప్రణయోదంతంతో రచ్చకెక్కిన వార్డుజీవితం నేడుతోముగిసింది.

గత మంగళవారం రాత్రి ఆతడు విపరీతముగా మత్తుమందులు వాడినందున స్మృతిలోల్పోయి ఆస్పత్రిలో చేర్చబడాడు. ఆయన అపస్మారదశలోనే నేడు ప్రాణంపోయింది. అందమైన అమ్మాయిల సరసన ప్రదర్శనం గడిపి అంతర్జాతీయంగా రచ్చకెక్కిన స్టీఫెన్ వార్డు తన చివరిరోజుల్ని ఎలిజబెత్ రాణి కు సందేశాయ ఏర్పాటుతో ఏమీ తెలియని అపస్మారస్థితిలో ఆసుపత్రిలో గడిపాడు. చివరకు తనను దోషిగా కోర్టువారు నిర్ణయించినట్లు కూడా ఆతడెరుగడు.

దక్షిణాఫ్రికన్లకు కెన్యాప్రవేశానుమతి నిరాకరణ

నైరోబి, ఆగస్టు 3

అక్టోబరులో ఇక్కడ జరుగనున్న అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ సమావేశానికి ప్రతినిధులుగా కెన్యాలోనికి దక్షిణాఫ్రికా జాతీయులకు అనుమతి ఇవ్వబడదని కెన్యాప్రభుత్వం ప్రకటన పేర్కొంటున్నది.

దేశంలో 156170 సి. డి. ఎస్. ఖాతాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3

జులై 1 నుండి నిర్బంధ పొదుపు పథకం అమలులోనికి వచ్చిన మొదటి నాలుగు వారాల కాలంలో దేశంలోని వివిధ పోస్టు ఆఫీసులలో 1,56,170 నిర్బంధ పొదుపు పథకం ఖాతాలు ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

ఈ ఖాతాల క్రింద ఆ పోస్టు ఆఫీసులలో మొ. 15,00,000 రూపాయలు డిపాజిట్ చేయబడినది.

తూర్పు ఆఫ్రికా సమాఖ్యలో జంజీబార్ చేరిక

నైరోబి, ఆగస్టు 3

తూర్పు ఆఫ్రికా రాజ్యాలకు ఏర్పడనున్న సమాఖ్యలో జంజీబారు చేరనున్నదని కీన్యా రాజ్యాంగ వ్యవహారాల మంత్రి తెలిపారు.

ఈ సమాఖ్యకు పరిపాలనరీతిలో రాజ్యాంగం ముసాయిదా తయారు కానున్నది.

సమాఖ్య నిర్మాణానికి చర్చలు సంతృప్తికరంగా సాగుతున్నవి.

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం

10 శాతం నుంచి 25 శాతం వరకు

ఆగస్టు 15వ తేది వరకు మాత్రమే

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరంపట్టు చీరలు, గద్వాల, వరయూరు, సేలం, మధుర, కోయంబత్తూరు

మొదలగు అన్ని విధముల చేనేత చీరలపై

బెజుగం వెంకయ్య

(B. Venkiah)

రాష్ట్రపతిరోడ్ - సికింద్రాబాద్

ఫోన్: 72348

వాడ్కాపూర్ హత్య కేసులో ఇద్దరికి మరణ శిక్ష

కరీంనగరు, ఆగస్టు 3

వాడ్కాపురం గ్రామములో 1962 సెప్టెంబరు 7వ తేదీ రాత్రి పసిపిల్లతోసహా ఐదుగురు వ్యక్తులుగల మొత్తం కుటుంబాన్ని కడతేర్చిన హత్యకేసు నిందితులు పూలూరి తుక్కారావు పుట్టా బుచ్చిరాములుకు మరణ శిక్షలు విధించారు.

ఈ కేసులో నిందితులుగా పేర్కొనబడిన మరిముగ్గురు-శేషించాంచందర్, గొట్టి కనకయ్య, బి. వెంకటప్పయ్యలను విడుదల చేశారు.

ఈ హత్య కేసును గురించి రాష్ట్ర శాసనసభలో కూడా అప్పట్లో ప్రశ్నించబడింది. రాష్ట్ర సి.ఐ.డి. క్రియుంబ్రించి వారు దర్యాప్తు జరిపారు. మేజస్ట్రేట్ చే కేసు సెషన్స్‌కు పంపబడింది. విచారణ అనంతరం యిద్దరు నిందితులకు మరణ శిక్ష విధించబడింది.

1963-64 కు ఉపాధ్యాయ సంఘపు ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 3

జులై 26న బషీర్‌బాగ్‌లోనిబి.యెడ్ ప్రభుత్వ ట్రెయినింగ్ కాలేజీలో 1963-64 సంవత్సరానికి జరిగిన ఉపాధ్యాయ సంఘసెక్రటరు యెన్నికలలో యీ కింది బి. యెడ్ విద్యార్థులు యెన్నుకొనబడిరి: అధ్యక్షుడు: శ్రీ బి. రామనాథం; ఉపాధ్యక్షులు; శ్రీ వి. వెంకటాచారి; కార్యదర్శి: శ్రీ కాంతారెడ్డి; సంయుక్త కార్యదర్శి: శ్రీ మతి మీరాబాయ్; ట్రెజరర్: శ్రీ కోదండరాం; కార్య నిర్వాహక వర్గ సభ్యులు: శ్రీ ఐ. జి. దేవేందర్, శ్రీ వై. దేవేందరావు, శ్రీ కె. మురళీధరరావు, శ్రీ ఖాజా మొయినుద్దీన్, శ్రీ వేంకటేశ్వరరావు.

మద్రాసులో అమెరికన్ విద్యార్థులు

స్థానిక కుటుంబాలతో వేడుకతో గడుపుతున్న తీరు

మద్రాసు, ఆగస్టు 3

అంతర్జాతీయ జీవితంలో ప్రయోగక్రమం క్రింద మద్రాసు కుటుంబాలతో ఉంటున్న కొందరు అమెరికన్ విద్యార్థులు, చీరెలు, ధోవతులు కట్టుకుని ఉల్లాసంగా గడుపుతున్నారు. వీరు తమ భారతీయ అతిథేయులతోపాటు నేలమీద జాజికపట్లువేసి కూర్చుంటున్నారు. కొందరు అమెరికన్ బాలికలు చక్కగా వీణ నేర్చుకోగలుగుతున్నారు. భారతీయ కళలు, ఆచార వ్యవహారాలపట్ల వీరు చూపుతున్న ఆసక్తికి ముగ్ధురాలయిన ఒక భారతీయ అతిథేయురాలు వీరికి పిండి ముగ్గులు పెట్టటం కూడా నేర్పుతున్నది. మదరాసులో అమెరికన్ విద్యార్థులు పాల్గొంటున్న ఈ కార్యక్రమం ఉల్లాసంగానూ, సద్భావంతోనూ కొనసాగుతున్నది.

ఈ విద్యార్థులలో ఒకరైన రేడల్ లార్డు పెర్కు అతిథ్యమిచ్చిన శ్రీమతి పద్మానరసింహన్ గృహంలో ఈవారం జరిగిన కార్యక్రమం చూచిన తరువాత కలిగిన ఆనందానుభూతులివి. శ్రీమతి నరసింహన్ మద్రాసులో ఒక ప్రముఖ వ్యాపారస్తుని భార్య. ఈమె స్నేహితురాలు శ్రీమతి మైత్రేయి రమారావు అమెరికన్ బాలికలు జీన్ బ్రౌవెల్, డెబిడేవిస్, లైలా, లాహిలిన్‌లకు వీణ నేర్పుతున్నది.

తమ ఇంట్లో అతిథులుగా ఉంటున్న అమెరికన్ విద్యార్థులను చూడటానికి వారితోకులాసాగా గడపటానికి శ్రీమతి నరసింహన్ బంధుమిత్రులు పలువురు తమ ఇంటికి వస్తున్నారు.

రెడల్ తమఇంటికి అతిథిగా ఉండటం "ముదావహ విషయము" అని చెబుతూ శ్రీమతి నరసింహన్ అతనితో సమాన వయస్కుడయిన తన కుమారుడు రంగనాథన్‌కు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉన్నది అన్నది. అతను తన కుమారునకు అమెరికాలోని దాంపత్య జీవితాన్ని గురించి వివరించి చెప్పాడు అన్నదామె. తమ ఇంట్లో రెండల్ శాకాహారం భుజించటాన్ని కూడా ఆమె మెచ్చుకొన్నది "ఆ అభ్యాయికి మా కూరలుచేసే పద్ధతులుకొన్నిటిని నేర్పుతున్నాను అమెరికన్ తినుబండారాలు కొన్నిటిని తయారుచేయటాన్ని నాకు నేర్పాడు" అన్నది శ్రీమతి నరసింహన్.

గత ముప్పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ "అంతర్జాతీయ జీవితంలో ప్రయోగం" కార్యక్రమంకింద భారత దేశానికి వచ్చిన నలభయ్‌మంది అమెరికన్ విద్యార్థులలోనివారే ప్రస్తుతం మద్రాసులో ఉంటున్న ఈ పదకొండు మంది విద్యార్థులు. పదేళ్ళ క్రితం ఇండియా ఈకార్యక్రమంలో చేర్చబడింది. ఈ కార్యక్రమం ప్రధానకార్యాలయం ఫ్యూట్నీ(యెర్మాంట్)లో ఉన్నది.

శోభకృత్ సం॥ శ్రావణ శు॥ చతుర్దశి
ప 8-41 ఉ షా రా 11-0
ఉ వ 6-42 మొ: 8-20 వరకు
రా వ 2-59 మొ: 4-35 వరకు
(రా ఖ పూర్ణిమ)
(శాలివాహన శకము: 13-5-1885)
4-8-1963 ఆది వారము

శోభకృతి సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ
ప 3-1 శ్రవణం రా 10-53
ఉ వ 2-47 మొ: 4-21 వరకు
(శాలివాహన శకము: 14-5-1885)
5-8-1963 సోమ వారము

"పురుషోత్తమ షడ్వింశక పరమేశ్వర నామకములు పరఁగును వినుమా పరమునకు నదియ నిష్కళ నిరంజనానంద బోధ నిత్యం బనఘా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
4 ఆగస్టు 1963
ఆది వారము

వ్యవసాయాభివృద్ధి

—(o)—

ఢిల్లీలో వివిధరాష్ట్రాల పంచాయత్ రాజ్, సమాజ వికాస శాఖ మంత్రుల సమావేశాన్ని ప్రారంభించుచు ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మరొకసారి వ్యవసాయాభివృద్ధి ఆవశ్యకతను ప్రాధాన్యతను నొక్కిచెప్పినారు. ఈ మధ్య దాదాపుగా ప్రతి సమావేశములోను, ప్రతి ప్రసంగములోను ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని గురించి ఉద్బోధించుచున్నారు. గడచిన నెలలో మన రాష్ట్రములో పర్యటించినపుడు పోచంపాడు, శ్రీశైలంప్రాజెక్టుల శంకుస్థాపన సందర్భమున, శాసన సభ్యుల సమావేశమునందు, హైదరాబాద్ నగరమునందు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలోను, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఒకే ఒక విషయాన్ని పునరుద్ఘాటించినారు; అది వ్యవసాయము. మామూలుగా శ్రీ నెహ్రూ ఉపన్యాసాలలో, ప్రత్యేకించి బహిరంగ సభల యందు, ప్రముఖ స్థానాన్ని ఆక్రమించవలసినది పారిశ్రామికీకరణము; కాని యీసారి యీ స్థానాన్ని వ్యవసాయము ఆక్రమించినది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, యిటీవల పదేపదేవ్యవసాయాన్ని గురించి మాట్లాడడానికి బలమైన కారణము లేకపోలేదు.

గడచిన రెండు సంవత్సరాలయందు అనగా తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలకాలమునందు వ్యవసాయిక ఉత్పత్తి విపరీతముగా పడిపోయినది; వ్యావసాయిక ఉత్పత్తి రంగమునందు ప్రణాళిక అంచనాలు తారుమారు అయినవి; ఆశించిన ఫలితాలు కలుగలేదు. కొద్దిరోజుల క్రిందట ఒక వ్యావసాయిక పరిశోధనా సంస్థ విపులమైన పరిశీలనలు జరిపి గడచిన రెండు సంవత్సరాలయందు వ్యావసాయికఉత్పత్తి విశేషించి ఆహార ధాన్యాల ఉత్పత్తి తీవ్రముగా దెబ్బతిన్నదని అభిప్రాయపడినది. వ్యావసాయిక ఉత్పత్తి తగ్గుదల ప్రభావము మన సమాజము మీద స్పష్టముగానే కనుపించుచున్నది; కొన్ని రాష్ట్రాలలో పంచదార వంటి సరుకుల కరువు యేర్పడినచో మరికొన్ని రాష్ట్రాల యందు ఆహార ధాన్యాల కరువు యేర్పడినది, స్వాతంత్ర్యము దొరికినతరువాత వ్యవసాయాభివృద్ధి కొరకు మన దేశములో బృహత్తరమయిన ప్రణాళికలు అమలు జరిగినవి; ప్రశంసనీయమైన కృషి జరిగినది. ఇంత అకుంఠితమైన కృషి జరిగినప్పటికిని యీనాడు వ్యావసాయిక రంగములో మనము ఆశించిన ఫలితాలు కలుగక పోవుట నిజముగా ఆందోళనకరమైన విషయమే; స్వాతంత్ర్యము దొరికిన నాడు ఊహించని కొన్ని కష్టాలు యీరోజు మనకు యెదురగుచున్నవని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పంచాయత్ రాజ్, సమాజవికాస శాఖ మంత్రుల సమావేశములో విశదీకరించినట్లు కాగితాల మీద మన సూత్రాలు, విధానాలు చక్కగానే యున్నవి. కాని వాటిని అమలు చేయుటలోనే చిక్కులు యెదురగుచున్నవి; యిట్టి చిక్కులలో ముఖ్యమైనది అధికారుల పెత్తనము. అధికారుల పెత్తనము వలన రైతులు అధికముగా ఉత్పత్తి చేయలేరు. ఇదే అభిప్రాయముతో శ్రీ నెహ్రూ అధికారుల పెత్తనాన్ని తీవ్రముగా ఖండించినారు. పంచాయతీ రాజ్యము విస్తరిల్లి గ్రామీణ ప్రజలు అధికారుల పెత్తనము నుండి యెంత బయట పడితే అంత మంచిదని శ్రీ నెహ్రూ అభిప్రాయ పడినారు. పరిక్షణములు, వ్యాపారము, పట్టణ జీవనముల మీద "అతి" మోజు గూడ వ్యావసాయిక ఉత్పత్తి తగ్గుదలకు ఒక కారణమని చెప్పవచ్చును. చైతన్యవంతమైన సమాజానికి పరిశ్రమలు, వ్యాపారము చాల ముఖ్యమైనవి; అయితే వీటి పేరు మీద వ్యవసాయానికి భంగము కలుగరాదు. మన పారిశ్రామికీకరణానికి బలమైన ప్రాతిపదిక వ్యవసాయము. ఆహార ధాన్యాలను సైతము పెద్దయెత్తున దిగుమతి చేసుకొనే పరిస్థితి యేర్పడినచో మన దేశములో పారిశ్రామికీకరణము సులభముగా సాధ్యము కాదు. అదుచేత శ్రీ నెహ్రూ ఉద్బోధించినట్లు యీనాడు అన్నిటికంటె ముఖ్యమైనది వ్యావసాయిక ఉత్పత్తి. పటిష్టమైన ప్రాతిపదికమీద మన వ్యావసాయికరంగాన్ని విస్తృత పరచడానికి, వ్యావసాయిక ఉత్పత్తిని పెంపొందించడానికి నిర్విరామమైన కృషి జరుగవలసియున్నది; యిదియే మన రైతుల రక్షణ కృషి.

ప్రత్తిపంట రికార్డు స్థాయి

ప్రత్తి పరిశోధనా కేంద్రాలలో అందుకున్న స్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 3

పంజాబులోని సిర్సాలోనూ, మద్రాసులోని కోయంబత్తూరులోనూ గల ప్రాంతీయ ప్రత్తిపరిశోధనా కేంద్రాలవద్ద నెలకొల్పిన నమూనా చేలలో ప్రత్తి పంట రికార్డు స్థాయి నందుకొన్నది. సిర్సాలో ఎకరా సగటు పంట 1595 పౌనులు. కోయంబత్తూరులో ఎకరా సగటుపంట 1406 పౌనులు లేక 588 పౌనుల లింటు. భారతదేశములో 1961-62 లింటు ఎకరా ఉత్పత్తి ఎకరానికి 104పౌనుల; సోవియటు రష్యాలో 584 పౌనులు, అమెరికాలో 483 పౌనులు, సమష్టి అరబ్ రిపబ్లిక్‌లో 859 పౌనులు.

విదేశమారక ద్రవ్యాన్ని అదాచేయవలసిన ఈ తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థలో ప్రత్తిపంటకు ప్రత్యేక ప్రాముఖ్యమున్నది. జవుళి పరిశ్రమ అవసరాలను తీర్చడమేగాక ముడి ప్రత్తి, నూలువస్త్రాలు విదేశమారక ద్రవ్య సముపార్జనకు ఎంతో అవసరం.

నగరంలోని దివాన్ దేవిడీ నిజామ్‌బాగ్‌లో వైద్యకళాశాల వారి వైద్యశాస్త్ర చరిత్ర విభాగాన్ని గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్ ఆగస్టు 2 నాడు సందర్శించారు. మ్యూజియాన్ని గవర్నర్ తిలకిస్తున్నప్పుడు తీసిన చిత్రం

పంచాయతీరాజ్య సంస్థల ఆర్థిక వనరులు

పరిశీలకబృందంచే ప్రభుత్వానికి నివేదికసమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3

పంచాయతీ రాజ్య ఆర్థిక వనరుల పరిశీలకబృందం తమ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ సంఘానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. సంతానం అధ్యక్షులు. ఇందులో సభ్యులు: శ్రీ శ్రీనారాయణదాస్ (యం పి.) శ్రీ యం.వై. ఘోర్పాడే, మైసూర్ శాసన సభ్యుడు, ప్రొఫెసర్ యం. వి. మధూర్, రాజస్థాన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, శ్రీ సి. నరసింహం, అదనపు అభివృద్ధి వ్యవహారాల కమిషనర్, ఆంధ్రప్రదేశ్. భారత ప్రభుత్వం యీ పరిశీలక బృందాన్ని సరిగా సంవత్సరం క్రిందట నెలకొల్పారు.

తృతీయ ప్రణాళిక స్థూల స్వరూపము, అవసరాలదృష్ట్యా వివిధరాష్ట్రాలలోని పంచాయతీరాజ్య సంస్థల సాధన సంపత్తి, ఆర్థిక వనరుల పరిశీలన, రాష్ట్ర ప్రభుత్వాలు యిచ్చే గ్రాంట్ల విషయములో సిఫార్సులు. పంచాయతీ రాజ్య సంస్థల మధ్య పరస్పర ఆర్థిక బంధాలు, ఆదాయమార్చే ఆస్తుల పంపుదల, ప్రజల నుంచి స్వచ్ఛంద విరాళాల సేకరణ, పంచాయతీ రాజ్య సంస్థలకు పూర్తిగా గాని కొంతగాని అప్పగించే భూమి శిస్తులు మొదలైన వాటిని గురించి ఈ బృందము పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది.

ఈ బృందం 12 రాష్ట్రాలలో పర్యటించి ఒక్కొక్క రాష్ట్రంలో రెండు జిల్లా పరిషత్తులు, నాలుగు పంచాయతీ సమితులు, 8 పంచాయతీల ఆర్థిక పరిస్థితులను పరిశీలించింది. ప్రభుత్వం యీ నివేదికను పరిశీలించవలసి వుంది.

హైకమాండ్ ఆదేశంపై యు. పి. కాంగ్రెసు పార్టీసమావేశం రద్దు

లక్నో, ఆగస్టు 3

యు.పి. ముఖ్యమంత్రి చంద్రభానుగుప్తపై విశ్వాస ప్రకటనకు గాను ఈ నెల 7 వ తేదీన ఏర్పాటు చేయబడిన యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం రద్దుచేయబడింది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గము సమావేశాన్ని రద్దు చేయమని కోరినందున తాను అలా చేశానని ముఖ్యమంత్రి గుప్తా విలేఖరులకు చెప్పారు. తన మంత్రుల రాజీనామాలను అంగీకరించడానికి ఎప్పుడు నిర్ణయించుకుంటారని విలేఖరులు అడగగా, మంత్రి పదవి నండి వైదొలగవలసిందిగా తాను ఎవ్వరినీ కోరలేదనీ, నామీద నమ్మకం ఉన్నవారు ఎవ్వరైనా నాసరే మంత్రిమండలిలో ఉండవచ్చని గుప్తా సమాధానమిచ్చారు.

కందిబండ గ్రామములో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

నల్లగొండ, ఆగస్టు 3

కందిబండ గ్రామములో నూతనముగా నిర్మితమైన పాఠశాలభవనానికి కొదాడ్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు ప్రారంభోత్సవము చేశారు.

దాదాపు పదివేల రూపాయల మేరకు ప్రజలు ఇచ్చిన విరాళముతో ఈ నూతన భవనము నిర్మితమైనది.

గ్రామాభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రజలు కావలసిన విరాళాలు ఇవ్వాలని పంచాయతీసమితి అధ్యక్షుడు కోరారు.

ఈ పాఠశాల భవన నిర్మాణానికి భూమి విరాళ మిచ్చిన శ్రీ ఎస్.లక్ష్మీనరసింహారావును సమితి అధ్యక్షుడు అభినందించారు.

గ్రామీణ వాలంటీర్ దళం పథకము లక్ష్యాలను బి. డి. ఓ. శ్రీ బాలాప్రసాద్ వివరించారు.

సీతారామ్‌బాగ్‌లో హయగ్రీవోత్సవాలు

ఆగస్టు 4, 5, 6 తేదీలలో

హైద్రాబాద్ ఆగస్టు 3

సీతారాంబాగులోని వేదాంతవర్ధినీ సంస్కృత మహా విద్యాలయములో ఆగస్టు 4, 5, 6 తేదీలలో శ్రీ హయగ్రీవోత్సవాలు జరుగుతాయి. నాలుగవ తేదీ ఆదివారమునాడు ఉదయం 10-30 గంటలకు శ్రీహయగ్రీవస్వామి ప్రాణప్రతిష్ఠ, సాయంకాలము 4-30 గంటలకు శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి అధ్యక్షతన సాహిత్య సమావేశము జరుగుతుంది.

ఐదవ తేదీ సోమవారమునాడు సాయంకాలము 5 గంటలకు శ్రీఖండవల్లి నృసింహశాస్త్రి అధ్యక్షతన సాహిత్య సమావేశము జరుగుతుంది. శ్రీ దివాకర్ల వేంకటావధాని, సంతాన గోపాలాచార్లు ఉపన్యసిస్తారు.

6 వ తేదీ మంగళవారము నాడు సాయంత్రము 5 గంటలకు శ్రీచలమచర్ల రంగాచార్యుల అధ్యక్షతన సాహిత్య సమావేశము జరుగుతుంది. శ్రీమతి నాయని కృష్ణకుమారి, తదితర ప్రముఖులు ఉపన్యసిస్తారు.

విశాఖలో కొత్త మీడియం వేవ్ ప్రసారక యంత్రానికి నేడే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

విశాఖపట్టణంలో కొత్త మీడియం వేవ్ ప్రసారక యంత్రానికి 1963 ఆగస్టు 4వ తేదీన ప్రారంభోత్సవము జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు విశాఖపట్టణంలో యీ కొత్త కేంద్రానికి ప్రారంభోత్సవము జరుపుతారు.

కేంద్ర సమాచార, రేడియోశాఖా మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ కేంద్రం ప్రసారాలను 322.6 మీటర్ల 930 కిలోసైకిళ్ళ పై వినవచ్చును.

విశాఖపట్టణంలో నెలకొల్పిన యీ కేంద్రం ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రానికిఅనుబంధంగాపనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఈశాన్యప్రాంతంలో సుమారు 5600 చదరపు మైళ్ళ విస్తీర్ణంవరకూ యీ కేంద్రం ప్రసారాలువినిపిస్తాయి.

రాత్రివేళలలో అనుకూల పరిస్థితులలో యీ కొత్త కేంద్రంప్రసారాలు యింకా హెచ్చు దూరానికి కూడా వినిపిస్తాయి. నేరుగాఢిల్లీనుంచివార్తా ప్రసారాలనూ జాతీయ కార్యక్రమాలనూ, దేశవ్యాపిత ఆసక్తిగల తదితర కార్యక్రమాలనూ రిలే చేసేందుకు వీలుగా యిక్కడ ఒక శబ్దగ్రహణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఈ ప్రసారక యంత్రం విశాఖపట్టణము, అనకాపల్లి రోడ్డుపై విశాఖపట్టణానికి దాదాపు 11 మైళ్ళ దూరాన యించుమించు 48 ఎకరాల విస్తీర్ణముగల ఆవరణలో నెలకొల్పబడింది. అదే రోడ్డుపై, ఒక మైలు ఇవతల శబ్దగ్రహణ కేంద్రం నెలకొల్పబడింది.

ఈ కేంద్రానికి సాధన సామగ్రులు భారత్ ఎలక్ట్రానిక్సు లిమిటెడ్ సంస్థ సప్లయిచేసింది. కేంద్ర పల్లికు వర్కుస్ శాఖ, తంతి, తపాలాశాఖ సహకారముతో ఆకాశవాణి యింజినీర్లు యీ కొత్త కేంద్రానికి నమూనా రూపొందించి, సాధన సామగ్రులను అమర్చారు.

విశాఖపట్టణంలో యీ కేంద్రానికి ప్రారంభోత్సవం జరగడంతో ఆంధ్రప్రదేశ్‌లో హైద్రాబాదు, విజయవాడలలో రెండు ఆకాశవాణి కేంద్రాలూ, కడప, విశాఖపట్టణాలలో రెండు అనుబంధ కేంద్రాలూ వుంటాయి.

హైద్రాబాదు కేంద్రంలో యిప్పుడున్న ప్రసారక యంత్రం స్థానములో అధికశక్తిమంతమైన మరో ప్రసారక యంత్రం తృతీయ ప్రణాళిక ఆఖరయ్యేలోగా నెల్పకొల్పబడుతుంది.

గఫార్ ఖాన్ ఆరోగ్యపరిస్థితి ప్రమాదకరం

కరాచీ, ఆగస్టు 3

ప్రస్తుతం లాహోర్ జైలులో ఉన్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఆరోగ్యముప్రమాదకరముగా ఉందనీ తగు చికిత్స జరగడములేదని తెలుస్తున్నది.

మరో జైలుకు తనను బదిలీ చేయవలసిందిగా ఖాన్ అబ్దుల్ గఫార్ అభ్యర్థించాడు.

కరాచీ జిల్లాఅంతటా రెండు నెలల పాటు ఊరేగింపులపై నిషేధం

కరాచీ, ఆగస్టు 3

కరాచీ జిల్లాఅంతటా రెండు నెలల పాటు ఐదుగురు వ్యక్తులకన్న ఎక్కువ గుమిగూడరాదనీ, ఊరేగింపులు తీయరాదని నిషేధించబడింది.

పాకిస్తాన్ వ్యవహారాలలో "అమెరికా జోక్యానికి" వ్యతిరేకంగా కొందరు విద్యార్థులు ప్రస్తుతము జరుపుతున్న ఆందోళనవల్ల ఈ నిషేధము అమలు పరచబడింది.

రోజుకు రు. 100 గౌరవ భృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3

ఒక రోజులో కనీసం పది గర్భ నిరోధక ఆపరేషన్‌లు చేసే సర్జన్లకు రోజుకు వంద రూపాయలు గౌరవ భృతి ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

రాష్ట్రసమాజాభివృద్ధి మంత్రుల సమావేశంలో కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు.

యుద్ధ విరమణ శ్రేణి ఉల్లంఘన:

భారతీయులపై పాకిస్తాన్ కాల్పులు

శ్రీనగరు, ఆగస్టు 3

పాకిస్తాన్ యుద్ధవిరమణ శ్రేణిని అతిక్రమించి కాల్పులు జరిపిన సంఘటనలలో కొన్ని నష్టాలు కలిగినాయని టిత్వాల్ నుండి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. ఇంకా పూర్తి వివరాలు అందలేదు. గత రెండు మాసాలలో యుద్ధవిరమణ శ్రేణిని పాకిస్తాన్ ఉల్లంఘించడం ఇది పదిహేనవసారి. పాక్ సైనికులు జరిపిన ఈ కాల్పుల సందర్భంగా ముగ్గురు భారతీయులు మరణించారు. ఆరుగురికి తీవ్ర గాయాలు తగిలినవి. నలుగురిని ఎత్తుకపోయారని తెలుస్తున్నది. యుద్ధవిరమణ శ్రేణి పొడవునా భారీ ఎత్తున సైనిక దళాల సమీకరణ కొనసాగుతున్నట్లు, యుద్ధ సన్నాహాలు జరుగుతున్నట్లుతెలుస్తున్నది.

నల్లగొండలో ఉత్పత్తి పెంపుదలకు లక్షకు పైగా ఋణాల పంపిణీ

నల్లగొండ, ఆగస్టు 3

మిర్యాలగూడా, చిలుకపల్లి, దేవరకొండ, పెద్దవూరు, కోదాడ్ పంచాయతీ సమితులలో ఉత్పత్తి పెంపుదలకుగాను ప్రాథమిక సహకార పరపతి సంఘాద్వారా ఒక లక్ష 21 వేల రూపాయల సొమ్మును అప్పుగా పంపిణీ చేశారు.

లేఖావళి

బాలసరస్వతీ గ్రంథాలయం దుస్థితి

ఆర్యా!

హైద్రాబాద్ నగరములో కొన్ని దశాబ్దముల నుండి నిర్వహింపబడుచున్న పురాతన ఆంధ్ర సంస్థలలో బాలసరస్వతీ గ్రంథాలయం ఒకటి. ఇది గొప్పగా అభివృద్ధి కాంచకున్నను యథాస్థితిలో నిర్వహింపబడుతూ ఉండెడిది. కాని ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారికి అప్పగించబడిన పిదప దీని అభివృద్ధినిగూర్చి పలువురు ఆశలు పెట్టుకొనిరి. ఈ ఆశలన్నియు విఫలం కావడమేకాక ఇందలి అమూల్యగ్రంథముల సంఖ్య చాలా తగ్గి దుస్థితి పాలైనది. గడచిన పదిహేను, ఇరువది దినములనుండి ఇది పూర్తిగా మూతపడినది. గ్రంథపాలకులు లేనికారణముగా గ్రంథాలయము మూయబడిగినదని నోటీసు అంటించబడినది. ఈ గ్రంథాలయ నిర్వహణకు లైబ్రేరియన్ సరైనవారు దొరకలేదా? ఇది ఇంకెతకాలం మూతపడి ఉండగలదో దురూహ్యము. ఈ దుస్థితికి కారకులు ఎవరు? ముమ్మరుదైనను ఇది తెరువబడునా అని అనుమానం కలుగుచున్నది. ఈ గ్రంథాలయము పట్ల ఆసక్తికలవారు, సాహిత్యాభిమానులు దీని పునరుద్ధరణకు తగు శ్రద్ధతీసుకొనవలెనని కోరుచున్నాను. ఇట్లు

గౌలిగూడ 3-8-63 | డి. పశుపతిరావు

ఇబ్రాహింపట్నంలో పంచాయత్ పన్నుల వసూలుకు ఉద్యమం

సమితి కృషి

ఇబ్రాహింపట్టణం, ఆగస్టు 3

(గోలకొండపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

ఇబ్రాహింపట్టణం బి.డి.ఓ. శ్రీ రంగదాసు నాయకత్వాన సమితి ఉపాధ్యక్షులు (శ్రీ) బి. కిష్టారెడ్డి ఎస్.ఇ.ఓ. శ్రీ కె. జనార్దన్ రెడ్డి, పంచాయత్ విస్తరణాధికారి (శ్రీ కేసర్ చంద్) మరియు తదితర సిబ్బంది ఇటీవల గ్రామ పంచాయతీల ఇంటి మరియు పన్నుల వసూలుకు "ప్రత్యేక ఉద్యమాన్ని" నిర్వహించారు.

ఆగస్టు ఒకటవ తేదీనాడు వీరు గునుగల్లు గ్రామానికి తరలివెళ్ళారు. అక్కడ పర్వంచు, దళవతి, మరియు ఇతర పంచాయతీసభ్యుల సహాయంతో అక్కడిదక్కడే బాకీదార్ల వద్దనుండి సుమారు 250 రూపాయలు నగదు వసూలుచేశారు.

అంతకుపూర్వమే గునుగల్లుగ్రామములో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సభకు అత్యధిక మంది హాజరయ్యారు. పంచాయత్ రాజ్య లక్ష్యాలు, ఉద్దేశ్యాలు, గ్రామీణ వాలంటీర్ దళం ప్రాముఖ్యతను బి.డి.ఓ., సర్పంచ్, సమితి ఉపాధ్యక్షులు మరియు తదితరులు ప్రజలకు తెలియజేశారు.

ఈ ప్రత్యేక ఉద్యమంవల్ల సత్ఫలితాలు సత్వరమే చేకూరుతున్నందున ఇకపై ప్రతివారంకూడా కొంత సమయాన్ని ఈ ఉద్యమ నిర్వహణకు కేటాయించేందుకు సమితి అధికారులు నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చినది.

కొత్త ఆసుపత్రుల నిర్మాణానికి రు. 240 లక్షలు మంజూరు

ఉద్యోగుల ప్రభుత్వ భీమాసంస్థ సంఘం సమావేశము

న్యూఢిల్లీ, ఆగస్టు 3

ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ స్థాయీసంఘము ఇక్కడ సమావేశమై ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకము నిర్వహణను గురించిన వివిధ అంశాలను చర్చించింది.

ఈ సంఘము ఆసుపత్రులూ, డిస్పెన్సరీల నిర్మాణానికి దాదాపు రు.240 లక్షలు మంజూరు చేసింది. అహమదాబాదులో 200 మంచాలుగల క్షయ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన దాదాపు రూ. 40 లక్షలు కూడా పై మొత్తములో చేరి ఉంది.

తృతీయ ప్రణాళిక కాలము ఆఖరయ్యేనాటికి ఈసంస్థ ఆసుపత్రులలో మంచాల సంఖ్య దాదాపు 5 వేలకు పెరుగుతుందని అంచనా. ఇప్పుడు ఈ పథకము క్రింద ఏర్పాటయిన ఆసుపత్రులలో మంచాల సంఖ్య దాదాపు 3750.

దేశములో పలు ప్రాంతాలలో ఆసుపత్రులూ, డిస్పెన్సరీల నిర్మాణానికి ఈసంస్థ ఇంతవరకూ దాదాపు రూ. 13 కోట్లు మంజూరు చేసింది.

83 లక్షల మందికి లాభాలు

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకము ప్రస్తుతం 14 రాష్ట్రాలలో అమలులో ఉంది. 154 కేంద్రాలలో పనిచేస్తున్న దాదాపు 23.4లక్షల మందికి ఈపథకం క్రింద లాభము చేకూరుతోంది.

ఈపథకంక్రింద వైద్య సౌకర్యాలు పొందుతున్న వారిసంఖ్య (కార్మికులకుటుంబ సభ్యులతోసహా) దాదాపు 83 లక్షలు.

తృతీయ ప్రణాళికా కాలం ఆఖరు నాటికి సుమారు 100 లక్షల మందికి వైద్యసహాయ సౌకర్యము కల్పించాలని యీ సంస్థ ఆశిస్తోంది.

ఆమనగల్లు జవహర్ గ్రంథాలయంలో సమావేశము

ఆమనగల్లు, ఆగస్టు 3

జులై 28 నాడు గ్రంథాలయ పక్షమున "సర్దార్ పటేల్ భవన్"నందు శ్రీ యాదగిరిశర్మ అధ్యక్షతన పురప్రముఖుల సమావేశము జరిగినది.

జిల్లాఆర్గనైజర్ రాష్ట్రీయ స్వయంసేవకు సంఘం శ్రీ వెంకటరమణయ్య సూర్యనమస్కారములు, యోగాభ్యాసములవలన మానవుని ఆరోగ్య రక్షణకు పరిణిగ తోడ్పడేది విఫలముగ ఉపన్యసించిరి.

ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తలకొండపల్లి శ్రీయజ్ఞ నారాయణశర్మ దేశభక్తి, దేవభక్తి మానవునికి ఈరెండు అత్యవసరమని వీటిని సాధించుటకు గ్రంథాలయములు మంచి సాధనములు కనుక గ్రంథాలయ పాలవర్గము ప్రస్తుతము మనదేశము క్లిష్టపరిస్థితిలో ఉన్నందున గ్రంథాలయ సేవప్రజలకువిరివిగ అందచేయవలసినదిగ విజ్ఞప్తి చేసిరి.

శ్రీ యాదగిరిశర్మ గ్రంథాలయ పునరుద్ధరణ గూర్చి పాలకవర్గము పురప్రముఖులు గైకొనవలసిన చర్యల గూర్చి వివరించిరి.

కార్యదర్శి శ్రీరాంకిష్టయ్య వందన సమర్పణతో సమావేశము ముగిసినది.

ఇబ్రాహింపట్నంలో పంచాయత్ పన్నుల వసూలుకు ఉద్యమం

సమితి కృషి

ఇబ్రాహింపట్టణం, ఆగస్టు 3

(గోలకొండపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

ఇబ్రాహింపట్టణం బి.డి.ఓ. శ్రీ రంగదాసు నాయకత్వాన సమితి ఉపాధ్యక్షులు (శ్రీ) బి. కిష్టారెడ్డి ఎస్.ఇ.ఓ. శ్ర

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

ఆదివారము * 4-8-1963 * హైదరాబాదు

పంచాక్షరి

ఘోరము ఘోర ఘోరత ఘోషణ భీషణమై అధర్మరసం
హార సముత్సుకత్వమున యందు విజృంభణముంబొనర్చు గం
భీరుని దక్షిణ ప్రథిత భీకర వక్త్రము మాదు శత్రు సం
హారనిమిత్త మీ సమయమందున జాగరితాత్మమయ్యెడున్.

ఏకముఖమ్ముగా నిలిచి ఏ చెడు రాక్షసశక్తి నెల్లతా
వైకృశముం బొనర్చి బలభద్రము సల్పెడునట్టి ఆత్మ లిం
గాకృతి కాలరుద్ర భయదాద్భుత ఘోత్కృతి యగుదువామదే
వాకృతి వొల్చు ఉత్తరము వక్త్రము మాకరి నాశకమ్ముగున్.

క్రూర మృగాత్మతన్ వెడగుగొన్న మనుష్యపరాక్రమమ్ము క్రో
ధారభటిన్ ప్రపంచకము నామెతగా గొనగోరిసాగి సం
చారమొనర్చునో జగము శాంతికి నై యెదురొడ్డిపోరిసం
హారమొనర్చినట్టి శరభాకృతి మాకరిభీతి డుల్చుతన్.

ఈసిడి మానదండమని యెవ్వరు చెప్పిరి దీని దీనితో
పీసములేదు మాకుపని వీరునకా గిరిగీతలంచు నున్
త్రోసుక దేవతాత్మపయి దొమ్మియొనర్చి పురోగమించు చై
నా సురకైతవమ్ము నణగార్చుత శాంభవ వీర మియ్యెడన్.

—శ్రీ కేతవరపు వేంకటరామకోటిశాస్త్రి

(సి)నీ హీరోలు-నీడ్రగీలు

మొన్న మా "పాలదెల్లి" బచ్చి పాపని పాపా బాగా చదువు కోవాఁమ్మా అంటే "ఓ నేను పెద్ద డాక్టర్నవతా నక్కా, అల్లావిడ లాగా? అని ఓ సినిమాలో లేడీ డాక్టరిగార్ని చెప్తా! అన్నది. చిన్న పిల్లగా చిట్టి పదో మెడలో "స్టెత్ స్కోపు వేసుకోవడ మొక్కటే!" కాబోలు సినిమాలోలాగా ఓకారు, ఓబంగళా ఓ మంచి తోటా అవి దొరుకుతాయని అ మా య కంగా అన్నది. ఆపాప అమాయ కత్వానికి నాలో నేను నవ్వుకున్నా

తావా అని జమిందారు ప్రశ్నిం చగా-నీయిష్టమెల్లాఅయితే అల్లాగ అని ఆమె ఇచ్చిన జవాబులో ఎంత మమతా-అనురాగమూ ఇమిడి ఉన్నాయి! అనాలోచితంగా అత డొక్కసారిలేచి నిలువబడ్డాడు. ఏదారిలో అతడక్కడికివచ్చేడో-దేమార్గమతన్ని మళ్ళా ఆహ్వా నించింది. జంటగాతానువచ్చిన మార్గంలోనే ఒంటరిగా పయనిం చాడు సాజన్.

నడచినదచి ముందుకుపోయేడు సాజన్. కడకాతడు తనశాశ్వత నివాసమైన రమలా స రో వ ర తీరాన విశ్రమించేడు. మళ్ళా అదే సరోవరం? అదే బౌదాశీన్య వాతా వరణం! ఐనా ఆనాడాతని హృద యంలో ఏదోపట్టరాని స్నేహమూ, పరవళ తా తాండవంచేశాయి.

ప్రశాంతమైన ఆసరోవరంలో ఒక క్రొత్త పూవు వికసించి మిల మిల లాడుతోంది. ఆపుష్పాన్ని చూస్తూ ముగ్ధుడై మరింతపైకి చూచేడు సాజన్.

పర్వతశిఖరాలపై ప్రకాశిస్తున్న క్రొత్తనక్షత్రమొక్కటి— ర మ ల యొక్క న ల్లని ముంగురులపై వెలుగొందే సౌభాగ్య చిహ్నంవలె విద్యమానమౌతోంది. చూ స్తూ చూస్తుండగనే రమలా సరోవరం నక్షత్రస్థలం నక్షత్రహారాలతో సుశో భితమైంది.

అక్కడ-మంజల్ గ్రామంలో-ర మ ల శిరోజాలపైనట్టువలాడే సుమంగళీ చిహ్నాన్నీ-మె డ లో వ్రేలాడే ముత్యాల హారాలనూ సాజన్ చూడలేదు. కాని తన ప్రియ రాణి—రమలా సరోవరం-ఆ భూష ణాల ప్రతిబింబాలను తన హృదయ దర్పణంలో చూపించింది.

ఆనందోల్లాసాలతో "రాణీ...." అని ఎలుగెత్తి పిలచేడుసాజన్-అతనల్లా ఎన్నటికీ పి లు స్తూ నే ఉంటాడు.

వింజమూరి లక్ష్మి

నిద్రాహారాలు మాని చదివినా రెండో సంవత్సరం తప్పక ఫెయి లయ్యే ఫస్టుక్లాస్ విద్యార్థులు-న్నారు. ఎం. బి. బి. ఎస్ చదివి డాక్టరవ్వడం, ఎంతశ్రమ, ఎంత ఓర్పు, ఎంత డ బ్బు- కా వా లో ఆపాపకి యిప్పుడుచెప్పినా తెలియ దని మాట్లాడకుండా, "బా ను చెల్లాయ్, పెద్దయ్యేక చదువుదువు గాని!" అని మాత్రం అనగలిగా, కాని మన సినిమాలలో మాత్రం ఒక్కరోజు పుస్తకం పట్టుకు కాలేజీ కెళ్ళడం, వెంటనే యూనివర్సిటీకి ఫస్టు!! కనీసం వుత్తి ఫస్ట్ క్లాసన్నా కాదూ! అని బాధపడతాడు ఎంత కష్టపడి చదివినా కాలేజీకి ఫస్టు రాగలిగిన మా రామాంగాడు. వాడి గొడవేటంటే యింత కష్టపడినా మాకు యూనివర్సిటీకి ఫస్టు-అని అతులోని పేపరు చూసి చూడచే కుండా అనేస్తారు. కక్కా! అంటాడు-అది నిజమే మరి! పేపరు రాగానే నెంబరు చూడటం ఎంత కష్టం!! అనీ!! సినిమాలో అయితే అది ఏ పేపరో మనకు కనబడదుగా! మామూలుగా నంబరు చూడాలంటే ఓసమయంలో బి. ఎ కి, బి. ఎస్ సి,

(4 వ పేజి చూడుడు)

మల్టి కాంప్లెక్స్
ఇంజక్షను
నరముల బలహీనతకు, అనేక రక ములైన విటమిన్ల లోపములవల న కలుగు బాధలకు,
మామ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ- 2.

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీసు
కాంట్రాక్టుల వార్షికసెలక్షన్‌కై 21-8-1963 పగలు 1 గంట వరకు నిర్ణీతఫారములలో టెండర్లు కోరబడుచున్నవి.

1. 8పేర్లు నిర్వహణ మరియు కొత్తపనులు రు. 50,000 వరకు.	1-10-1963 నుండి 30-9-64 మరియు ప్రత్యామ్నాయముగా 1-10-1963 నుండి 30-9-64 వరకు దిగువ జోన్లకై.
2. ఐటమ్ ఒక్కంటికితడవకు రు. 5 వేలకు మించకుండా సామగ్రిని సరఫరా చేయుట.	

	అంచనాజాబితా విలువ (ఒక సంవత్సరానికి)		సరఫరాచేసే సామగ్రి విలువ (ఒక సంవత్సరానికి)	
	ఎర్నెస్టు మనీ		ఎర్నెస్టు మనీ	
1. లాలాగూడా నుండి కాచిగూడాకు సికింద్రాబాద్ (బిల్డింగు) మినహాయించి.	రు. 6,00,000/-	రు. 12,000/-	రు. 50,000/-	రు. 1,800/-
2. సికింద్రాబాద్ నుండి హైద్రాబాద్ (బి జి.)	రు. 3,00,000/-	రు. 7,500/-	రు. 25,000/-	రు. 700/-

సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ సికింద్రాబాద్) నుండి 20-8-1963 తేదీ పగలు ఒంటి గంటలోగా ఒక్కొక్కటి రు. 2 విలువగల టెండరు ఫారములు మరియు ఈ కాంట్రాక్టులకు సంబంధించిన మిగతా వివరముల పొందవచ్చును.

జగత్ప్రఖ్యాతినందిన
శతమూలికాదితైలము
లోపాత్రకపిందూరము 40 రోజులకు, రు/20-
మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతు బాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.
శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును
శ్రీ భుజంగరాయ వైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా

రమల

మూలం: శ్రీ జయశంకర ప్రసాదు ★ అనుసరణ: శ్రీ కొంపెల్ల సోమేశ్వరశర్మ

ఆ యువకుని పేరు "సాజన్" అతని స్వభావమూ, మనస్తత్వమూ అతని పేరుతోనే తెలుస్తాయి. బౌదాశీన్యాన్ని హతమార్చి ఉత్సా హాన్ని రేకెత్తించే వసంతకాలం ప్రవేశించింది. అతని హృదయంలో నిత్యమూ ఏవో కొత్త ఆశ కి పల్లవిస్తుంటారు. జీవితమంటేవిరలు అతని కెన్నడూ కలదు. ఐనా-తానొక కొండ చిలువలాగ ఏకాకియై "రమలా సరోవరం" ఒడ్డున అన్యుల సాంగత్య స్నేహాల అనుభవానికి దూరమై ఎన్నాళ్ళనుండో ఉండిపోయేడు. ఏనాడు తానక్కడకు వచ్చేడో అతనికే జ్ఞాపకంలేదు. ఆతని శరీరం సుందరమైనది. సుఘటిత మైనది. పోషణ పర్యవేక్షణల కాతని శరీరం దూరమై చాల కాలమైంది. శరీరం మలినంగా కన్పట్టినా—ఏదో ఒక తేజో విభూతి ఆతని దేహంలో స్పష్టమౌతుంది.

'రమల' అనే పేరుగల ఆసరస్సు కాతడు ఏకైక సఖుడు. అధిపతి. రక్షకుడు. అంతరిక్షంనుండి అరుణ కిరణాలు రమలా సరోవర నిర్మల జలాలలో నాట్యం చేసి నైసర్గిక తాపాన్ను పశమింపజేసి కొంటాయి. సరోవరపు చిరుకెర టాల మృదుకంపనాలను వీక్షించ డానికై మధ్యాహ్న సమయాలలో పక్షులు వాలుతుంటాయి. నలువైపులా ఉన్న మహావృక్షాలు తమ నీడలతో ఆ మనోహర సరోవరాన్ని ఎవ్వరికీ కంటబడకుండా దాచుకొనాలనే ఆశతో ఆచ్ఛాదిస్తూంటాయి. కాని ఆ 'రమల' హృదయం విశాలమై నది. ఉదారమైనది. స్వచ్ఛమైనది-కనుకనే రాత్రివేళ్ళలో చంద మామ ఆ బలాల కాంతులలో ప్రతి బింబాన్ని చూచుకొని కిల కిల నవ్వు కొని ఆనందిస్తుంటాడు. అంతటి స్నేహమయి ఆ 'రమల'.

'సాజన్'కు ఏకైక సహచరి ఆ సరస్సు. ఆ సరోవరపు శాంత సౌందర్య. మాతని ఏకైక ఆనంద సాధనం. ఆ శాంత సౌందర్యాన్ని శాంతం అనుభవించడంలో తృప్తి లేక-ఉల్లాసంతోనూ, ఉత్సాహం తోనూ అతడా మడుగులోకి దూకు తాడు. రమలా సరోవరలహరు లెప్పుడూ-సాజన్ శ్వాసలకూ, యోచనలకూ అనుకూలముగాధ్వని స్తాయి. ఆ సరోవరమే అతని గృహిణి. ఆమె నిత్యమూ అతనికి తామరగింజలనూ, పండ్లనూ ఆహారంగా సమకూర్చుతుంది. ఆమె నెప్పుడూ "రాణీ...." అని ఎలుగెత్తి ఉల్లాసంతో బిగ్గరగా పిలుస్తాడు సాజన్. ఆ కేక విని "ఈ—ఈ.... ఈ...." అని ప్రతిధ్వనిస్తుందా సరో వరలక్ష్మి. ఆ ప్రత్యుత్తరాని కాతని కండ్ర వికసించి ఆ నంద భాష్పము లను రాల్చు తుంది. ఒళ్ళు జలద రిస్తుంది. ఉద్రేకాన్ని తట్టుకొన లేక విరగబడి నవ్వుతాడాతడు ... కాని వెంటనే తారావిహీనమైన నిశా సుందరిని నీల మేఘాలావరించి నట్లాతణ్ణి బౌదాశీన్యం ఆవహిస్తుంది. ఎన్నో రాత్రులు-చెట్ల వేళ్ళనే తలదిండుగా తీసికొని నిరాశతో ఆ కటిన నేలపై నిద్రిస్తాడు. అల్లా ఎన్నో సంవత్సరాలు గడచేయి.

"రమలా సరోవరం"లో ఏదో జలదేవత ఉందని ఆ ప్రాం తంలో వాడుక. ఎవ్వరూ ఎన్నడూ అక్కడకురారు. దూడలను మేపు కొనే పసుల కాపర్లు కూడా-ఆ మడుగును తప్పించుకొని ముం దుకు పోతారు. అక్కడకు దగ్గ రగా వున్న గ్రామవాసు-ఉ-జల దేవతఉందనే భయంవల్ల-ఆ మనోహర సరోవర సంసర్గానుండి వంచితులైనారు.

ఆ సరస్సుకు కొన్ని కోసులలో నున్న గ్రామంలో వ్యవసాయమూ, పశుపోషణా ముఖ్యవృత్తి. ఆ ఊరిలో అందరిలోకీ "రమల" చాలా చాలాకీపిల్ల. పెంకితనం ఆమెలో మోతాదుకుమించే ఉంది. ఆమె అవివాహిత. రమలను 'పిల్ల' అనడంకంటే "యువతి" అనడమే సబబుగా ఉంటుంది. రమల ఊరి లోని ఆడుబిడ్డలందరిలోకీ అందమై నదే ఐనప్పటికీ—ఆమె చాలా పెంకి పిల్లా-కొంటెదీ, అనే వాడుకవల్ల ఆమెకు వివాహం కాలేదు. మొగ కుర్రవాళ్ళేమైనా కొంటెగా ప్రవ ర్తిస్తే రమల లెంపకాయలతో జవాబిస్తుంది. ఊరిలో పెద్దయైన మగపిల్లలు కూడా ఆమెతో చాల లేరు.

ఆ వూళ్ళో ఉన్న పెద్ద కుర్ర వాళ్ళల్లో "మంజల్" చాలా పెద్ద ఆకతాయి. సాధారణంగా అ స్తమానమూ కొంటె మాటలతో రమలనుడికించేస్తుంటాడు మంజల్. ఒక రోజున అందరమూ రమలా సరోవరపు కొండలపైకి పోదామని ప్రేరేపించాడు మంజల్. ఆ సరో వరమక్కడి కొన్ని క్రోసులదూరం లో ఉంది. బాలకులంతా గుమి గూడారు, ఆ నాడు "రమల" కూడా పశువులను మేపటానికి కొండలపైకి వెళ్ళింది. రమల అం దరికన్నా కొంచము ముందుకు బయలుదేరింది. అందువల్ల ఆమె ఎదరకుపోయి ఎత్తయిన శిఖరాల పైన నిలచింది. మిగిలిన బాలకులు తర్వాత వచ్చేరు. రమల స్వాతి శయంతో 'చూడండి! మీ అందరి కంటే నేనే ముందు వచ్చేశాను' అని సవాలుచేస్తూ దగ్గరనున్న ఒక్కరిద్దరు కుర్రాళ్ళ నెత్తిమీద మొట్టికాయలేసింది.

"అల్లా వెనక్కి తిరిగి అదే మిటో ఒక్క సారి చూడు" అన్నాడు మంజల్.

రమలా వెనుదిరిగి చూచింది. ఒక సుందరమైన సరోవరం! దాన్ని చూస్తూ ఆమె తన్మయురాలై పో యింది. అంతక్రితమే ఆమె చేత మొట్టికాయలుతిన్న ఆ కుర్రాడు-పగతీర్చుకుందుకు అదును వచ్చింది కదా అని గబుక్కున ఆమె పొక్క గెంటు గెంటేశాడు, గెంటేడేగాని-అందువల్ల ఎంతటి ఆపద సంభవి స్తుందో పాపమా అమాయకునికి తెలియదు.

కొండవాలులలో రమల గిర గిరి క్రిందికి దొర్లిపోయింది. దొర్లి పోతూండగా ఆమెకు ఒక చిన్న చెట్టు ఆధారంగా లభించింది. అయితేనేం? పట్టుకోగానే అది ఊడిపోయింది. రమల మర్లా క్రిందికి దొర్లిపోయింది. ఒక రాతికొన అడ్డంతగిలి ఆమెను గాయపరిచింది. ఐనా కొంత సేపటివరకూ అదే ఆమెకు ఆశ్రయమైంది. ఆ రాతి కొనను పట్టుకొని చాలసేపు వేళ్ళా డినా-అక్కడనుండి పతనంకాక తప్పలేదామెకు. అక్కడ నుండి పడిపోయి దెబ్బలుతింటూ తింటూ ఆమె సరోవర జలాలలోకి దొర్లి పోయింది. కుర్రవాళ్లంతా భయ పడి ఊరికి పారిపోయారు. "రమల" పడిపోయిందనే వార్త ఊరంతా తెల్సింది. ఆమె కుటుంబంలోని వారు కూడా ఆమెను గూర్చి విల పించలేరు. వంశానికి వన్నెతేలేని ఆడబడుచు-ఉంటేనేం? చస్తేనేం? ఎంతకాలమైనా-ఏ అభాగ్యుడూ కూడా పెండ్లాడనిచ్చగించని పెంకి పిల్ల-తన కన్నె చెరను తానే ఒదుల్చుకుంది అనుకున్నారు విసిగి పోయిన ఆమె పుట్టింటివారు.

రమలా సరోవరం చుట్టూ తరచుగా షికారులు చేస్తుంటాడు సాజన్. ఆ మడుగు ఎన్నో క్రోసుల విస్తీర్ణంలో ఉంటుంది. నడచినదచి కాలిబాట అంతంకాగానే—సరో వరంలో ఈదుకొని ముందుకు పోతాడు సాజన్. మధ్య మధ్య-నున్న గుహలాతని విశ్రాంతి గృహాలు. ఆనాడాతడు సరోవ పు దక్షిణ దిశనున్న పర్వతాల క్రిందికి వచ్చేడు. అక్కడ నీళ్లల్లో కాళ్ళ నానించి కూర్చున్న యువతిని చూచేడు. ఆ సరోవరానికి ఏకైక అధిపతి ననుకొనే సాజన్-దూరా న్నుంచే యువతినిచూచి క్రోధా శ్చర్యాలతో వేదవి కొరుకుతూ "ఎవ్వరు నీవు—పారిపో-తక్షణం పో" అని గద్దరించేడు. అతడు దారిలో విశ్రాంతి తీసుకొనే గుహకు దగ్గరగనే ఉందాయువతి. ఆమె—ఆ నిర్జన ప్రదేశంలో మని షిని చూచినందుకు సంతోషించి మందస్వరంతో "నేను... రమ లను..." అన్నది.

"రమలా....రమలా....నీ వా రాణీ...."అంటూ బిగ్గరగా అర చేడు సాజన్.

"కాదు కాదు రాణీని కాదు. రమలను" అన్నది ఆమె.

"ఆయ్! ఏమన్నావ్! 'రమల' కాదు రాణీ అను. అనకపోతే తన్తాను. రమల....నా రాణి" అంటూ పరస్సుకేసి డెండడుగులు లేసేడు.

"సరేలే...రాణీ అనే అంటాను. నీ పేర్వరవు?" అని ప్రశ్నించింది రమల. ఏ రమలను రాణీ అంటు న్నాడో-ఆమెకు తెలియడంలేదు.

"నేనా? రాణికి సహచరుణ్ణి! నా పేరు తెలుసా? సాజన్!" అన్నాడతడు.

"నువ్వే సహచరుడవైతే-నీ పేరు 'సాజన్' అనేది నిజమైతే-దగ్గరకువచ్చిన రాణి రమలకు-అంటే నాకు ఆదర సత్కారా లేమీ చెయ్యవేం" అన్నది రమల సవ్వడూ.

సాజన్‌కు ఏమీ తోచక-"నువ్వు ముందుగా అవతలికిపో"అని కసరి చరచర అడుగులు వేసేడు. అత డేం చేస్తున్నాడో తనకీ తెలియదు. ఆనాటిది తానదివర కెన్నడూ అనుభవించని అవస్థ. నడుస్తూ చటాలునఆగి—విస్మయంతో వెను దిరిగి రమల కేసి చూచేడు.

రమల మళ్ళా పరిహాస ధోర ణితో అతణ్ణి పల్కరించింది. "వచ్చిన వారిని పొమ్మనే సద్బుద్ధి శాలివి నీవేనా "సాజన్" అంటే? ....నీకు తెలిక పోయినా నేను చెప్పాలి. చూడు-నాకు చాలా ఆకలిగాఉంది. కొంచె మేమైనా పెట్టు! పోనీ ఇల్లిక్కడగాదు కాబోలు-అక్కడికే వస్తా నులే-ఏం?-

సాజన్ తికమక పడుతుంటే చటుక్కున లేచింది రమల. "ఆ.... నానివాస మిక్కడికిచాలా దూరా న్నుంది. అక్కడకు వెళ్ళడానికి దారికూడా లేదు. ఈదుకొని పోవాలి...ఈనీళ్ళల్లో...."అన్నాడు సాజన్.

నీటిలో గభిలున దుమికి రాజ హంసలాగ ఈదుట మొద లెట్టిందామె. ఆరాజహంస జల క్రీడలను చూచి ఆనంద ముగ్ధు డయ్యేడు సాజన్. ఆతనికదే ప్రథమ నేత్రానంద మహోత్సవం. స్వభా వతః ఈత కొట్టడమంటే ఆతని కత్యంత ప్రియమైనా-నీటిని పాయలు చేసికొని ఈదులాడు తున్న రమలను చూస్తూ తీరాన్నే నిలచిపోయేడు. మాటిమాటికీ వెనుదిరిగి పిలుస్తోంది రమల. ఈదు టకు తనకై అభిలాష లేకున్నా-ఒంటరిగానున్న ఆమెకు జత కావాలికనుక తానుకూడా మడుగులోనికి దుమికేడు. ఇద్దరూ ఒకరి సరసన మరొక్కరు ఈదుతూ పోయేరు.

రమలా, సాజన్‌లు ఒకే స్థాన ములో నివసించినా-ఎవరిదారి వారిదే ఐంది. వారిలో వారికి ఏకత సిద్ధించలేదు. ఎవరికి వారికే ప్రత్యేక నివాసములు కూడా ఉన్నాయి. రమల-తాను సాజన్‌తో ఐక్యము కావలెనని కోరింది. అది నానాటికీ దూరమౌతోంది. ఆమె ఉత్సాహం నెమ్మదిగా కరిగి పోయింది.

గుహలో తామర కాయలు గుట్ట గుట్టలుగా పడిఉన్నాయి. రమలకు ఆహారమంటే విసుగూ, ఏవగింపూ కల్గింది. పైగా ఆప్రదే శంలో ఉండడ మంటేనే ఒకబాధ-నిరాకరణభావం కల్గింది రమలకు. ఆమె సతతమూ ఎప్పుడచ్చటినుండి పారిపోదామనే ఆలోచన. రమల ఏదైనా చేయవలెనని కోరితే-దూదూ బసవన్నలాగ ఆవిధిని నిర్వ హిస్తాడు సాజన్-కాని తనకు తానై ఉత్సహించి ఏపనీ చేయడు. ఆ నిరుత్సాహమే-రమల కక్కడి నుండి పోవాలనే కాంక్షకు కార ణమా?

"నీకేమి కావాలి? ఏమన్నా తెమ్మంటావా?" అని ప్రశ్నించేడు సాజన్.

"ఏమీవద్దు"

"ఏమీ అక్కరలేదూ? ఏం?"

"అవును నే నింక వెళ్ళి పోతాను....?

"ఎక్కడికి?"

"ఎక్కడికి పోగల్గితే అక్కడికి"

"ఇక్కడే ఎందుకుండి పోకూ డదు?" అన్నాడు సాజన్ ఆశ్చ ర్యంగా.

నిశాసుందరి చంద మామ తో కలసివచ్చి-సరోవరంలో విశ్రాంతి తీసికొంటోంది. రమల నిద్రపోడా నికి గుహలోపలికివెళ్ళింది. సాజన్-తన గుహపైటనే కొంతసేపు నిల చేడు. రజనీ సౌందర్య మాతణ్ణి సమ్మోహనం గావించింది. రమల తన దగ్గరకు వచ్చినప్పటినుంచీ-ఏఅభ్యాసం తనకు తప్పిపోయిందో అది మళ్ళీ అతనికి జ్ఞప్తివచ్చింది. హృదయంలో చిరకాలీన భావన లన్నీ జాగృతినొంది.. "రా....ణీ.. ఈ ఈ ఈ...."అని బిగ్గరగ కేక వేసేడు. ఎంతో కాలానికి-ఆగుహ లన్నీ "ఈయ్.. ఈ ఈ ఈ"అంటూ అతని కేకకు ప్రతిధ్వనించేయి. నిదురలో త్రుళ్ళిపడి లేచివచ్చింది రమల. సాజన్ ఇంకా-సరోవరం కేసి చూస్తూ రాణీ...రాణీ... ఈఈఈ"అని ఎలుగెత్తి పిలుస్తు న్నాడు. అతని స్వరంలోని విషా దం,- రోదనా-వ్యాకులత్వమూ రమల కర్థమైనాయి. ఆమె కంఠం గద్గదమైంది. వెన్నెల వెలుగులు స్వచ్ఛతరమైనాయి. నెమ్మదిగ నడచి—వెనుకనుండి అతని భుజా లపై చేయివేసింది రమల.

సాజన్-త్రుళ్ళిపడుతూ"ఎవరు? ఓహ్ నీవా రమలా?"అన్నాడు

"రమల కాదు...రాణి"

"ఆహ్! రాణీవా నువ్వు?నీవే? రాణీ!"అన్నాడు విస్మయంతో సాజన్.

"అవును..నన్నేకదా ఇంతసేపు ఎలుగెత్తి పిలచేవు?"

"నిన్నేనా నేను పిలచింది?బానోను రాణీ! నిన్నేపిలచేను.."

గగన వీధిలో తారాగణం-సరోవరంలో తమ ప్రతిచ్ఛాయల్ని చూచుకొని మురిసి పోతున్నాయి. సాజన్ మనస్సు చిరకాలంనుంచీ నిద్రితమైఉంది. అతనిలోని వాస నలూ, వాంఛలూ ఒక్కసారి మేల్కొన్నాయి. మరచిపోయిన పాఠం-గురువును చూడగనే జ్ఞప్తికి వచ్చినట్టతని కోరికలన్నీ-ఆనాడు రమలను చూడగనే హృదయంలో ఆనందంగా తాండవ మొనర్చి నాయి.

ఆ నిశీథాన చలి ఎముకలు కొరి కేస్తోంది. శైత్యాతపాలను లెక్క చేయకుండా ఎంతోకాల మక్కడ గడపిన "సాజన్"కు శీతల బాధ ఏమిటో తెలీదు. ఐనా "రమల"కు చలిబాధ దుర్భరంగా ఉంది. ఆమె కప్పుకొనేందుకు దళసరి వస్త్రాలు తప్పక ఉండితీరాలనిపించింది సాజ న్‌కు. కాని వస్త్రాలెలా లభ్య మౌతాయి?....

కొంతకాలం గడచింది. ఒక రోజున అకస్మాత్తుగా "సాజన్! ఎక్కడికైనా పోయి తిరిగివద్దాం. పద!" అన్నది రమల. ఎన్నో దినాలనుండి మనుజుల కాలిజాడ లను కూడా ఎరుగని ఆ గిరి పథం వెంబడి రమలా, సాజన్‌లు పయ నించేరు. రమల కట్టుకొన్న చీర చినిగి చినిగి చీలికలైంది. సాజన్ స్వయంగా తయారు చేసుకున్న వల్కలాన్ని ధరించేడు. ఎంత దరి ద్రులైనా-వారు నడుస్తుంటే పురాణ గాథలలో దైవ ప్రాతల వలె-వారి ముఖాన మనోజ్ఞ తేజం ప్రస్ఫుటమౌతోంది. అల్లా వారు నడుస్తు సంధ్యాకాలమయ్యే సరి కొక వూరు చేరుకున్నారు.

ఆ గ్రామంలో అన్నింటికంటె పెద్దది జమీందారుగారి ఇల్లు. ఇంటి తలుపు తెరచిఉంది. లోపలనుండి రమలా, సాజనుల జంటను చూచిన తర్వాత వారెవ్వరో తెల్సుకోవా లని పించింది జమీందారుకు, తక్ష ణమే వారికి భోజన వస్త్రాది సౌక ర్యాలను కల్గించ వలసినదిగా పరి జనుల నాజ్ఞాపించేడు జమీందారు. భృత్యులు రమలా సాజనులనాహ్వా నించి, యజమాని ఆజ్ఞలను నిర్వ ర్తించేరు.

ప్రభాతం కండ్లు తెరస్తోంది. రైతులు పొలాలకు బయలు దేరు తున్నారు. రమలకు మెలకువ వచ్చింది. చెంగటనే మైమరచి నిద్రి స్తున్నాడు సాజన్. కప్పుకున్న దుప్పటిలవల్ల-చలి తగ్గి హాయిగా నిద్రపట్టింది. కప్పుకొనడమంటే ఏమిటో అదివర కాతనికి తెలీదు. ఆనాడు పొందిన సౌఖ్య మాత డెన్నడూ ఎరుగనూ ఎరుగడు.

రమల తానెన్నో మనోహర ప్రభాతాలను సరోవర తీరాన చూచిఉంది. కాని ఆ గ్రామపు దృశ్యాలు హృదయంలో వింత వింత కుతూహలాలనూ, ఆశలనూ, సందేహాలనూ రేకెత్తిస్తున్నాయి.

ఆతిథ్యమిచ్చిన యువ జమీం దారు గుఱ్ఱాన్నెక్కబోతున్నాడు. అంతలోనే అతనిదృష్టి-మలిన వస నపు మేలిముసుగులో మిల మిల లాడుతున్న రమలకండ్లపైకి పరువు లెట్టింది.

జమీందారుదగ్గరకువచ్చి "మీ ఇద్దరికీ ఏమీ ఇబ్బంది జరుగలేదు కదా?" అని ప్రశ్నించాడు.

"లేదు" అంటూ గిరుక్కున పరదా కొంచెంతొలగించిందిరమల. యువ జమీందారు ఆశ్చర్యభరి తుడై ...."ఆ! ఎవరు? రమలా?" నీవా?" అన్నాడు.

"అవును....మంజల్ .... నేనే"

యువజమీందారు నిర్విణ్ణుడై పోయేడు. ఆ నాడు పర్వతాల నుండి సరోవరానికి రమలను క్రిం దికి త్రోసివేసిన తనను "మంజల్!" అని మళ్లా ఎంతతీయని గొంతుతో పిలిచిందామె!

"రమలా! నన్ను క్షమిస్తావా? ఆనాడు నిన్ను నేను...."

"అవును కొండమీది నుండి గెంటి క్రిందికి తోసేసేవు.ఐనా నేను బతికేనులే"

పిమ్మట నిద్రిస్తున్నమనుజుని కేసి చూచి "ఇతడు నీకేమౌతాడు?"అని కుతూహలంతో ప్రశ్నించేడు మంజల్.

"నాకా....? నాకు....ఇతడేమీ కాడు...."

"అయితే ఇతనెవ్వరు?"

"అక్కడున్న రమలా సరోవ రంలో—"జలదేవత"

మంజల్ కాసమాధాన మర్థం కాలేదు. అర్థంచేసుకోనాలనే పట్టు దలా అతనికిలేదు. అందువల్ల ప్రస్తా వనను మరల్చి "రమలా! నువ్వు మళ్లా ఎక్కడికైనా వెళ్ళిపోవా లనుకుంటున్నావా?" అని ప్రశ్నిం చాడు.

"నీ వెల్లా చెప్తే అల్లాచేస్తాను"

"సరేలే-ఈలోగానీవు స్నానా దులు పూర్తిచెయ్యి" అంటూగుఱ్ఱా న్నెక్కి వెళ్ళిపోయేడు మంజల్ జమీందారు. రమల సాజన్ పోయిన దారినే-సెలయేటివైపునడచింది.

అర్ధనిద్రితావస్థలో రమలా సాజన్‌ల సంగాన్ని విన్నాడు సాజన్. పూర్తిమైలకువ తెచ్చుకొని ఒక్కసారి ఒళ్ళువిరుచుకున్నాడు. మైకంతొలగింది. రమలనువెళ్ళిపో

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

4-8-1963 ఆదివారము నుంచి 10-8-1963 శని వారము వరకు

గ్రహగతి: మిధునములో రాహువు-కర్కటకములో రవి, శుక్రులు సింహములోబుధుడు-కన్యలో కుజుడు-ధనుస్సులో కేతువు-మకరములో శని-మీనములో గురుడు-మకర, కుంభ, మీన, మేషములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంత మవుతుంది. శుభప్రదమైన కాలము, లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని దరిద్ర దశ, లోకుల చూపులో చులకన యగుట, వైరము, కలహము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 4, 5, 6 తేదీలు మంచివి. అశ్విని-మిత్రజన వశ కార్యానుకూల్యము, 4 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 8 బంధు దర్శనము సంఘములో గౌరవము 9 ఇష్టమిత్రి గోష్ఠి నిర్మల మనస్సు. భరణి-ఆకస్మిక రాజ సన్మానము. 5 ఇష్టమిత్రి గోష్ఠి అన్యసహాయాపేక్ష 9 బంధు దర్శనము నాటకములు సినిమాలు చూచుట ఇష్టమిత్ర గోష్ఠి ప్రియవస్త్రధారణ. 1 కృత్తిక-వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము. 5 బంధు దర్శనము ధనలాభము. 9 బంధుదర్శనము నాట్య దర్శనము. 10 ఇష్టమిత్రిగోష్ఠి విశేష క్రీడాసక్తి.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి మృగశిర 1, 2 పాదములు.

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సంపద్యోగము కొనసాగుతుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని కుటుంబ అరిష్టము, వైకల్యము, కలహము, హాని సంప్రాప్తమవుతవి. 6,7,8 తేదీలు మంచివి. రోహిణి-స్వాధికారాభివృద్ధి, 6 ఇష్టమిత్రిగోష్ఠి స్వకార్యానుకూల్యము. 10 బంధుదర్శనము మానసోల్లాసము ఇష్టమిత్రి గోష్ఠి స్వేచ్ఛావిహారము, మృగశిర-స్వప్రజ్ఞా కార్యాలోచనము. 6 బంధు దర్శనము కృషి విషయమై ఆలోచన, 10 బంధు దర్శనము అన్యస్థల నివాసము.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. అదృష్టము కలసివస్తుంది. కాని ధననష్టము, దుఃఖము, శత్రుభీతి. విడువని వ్యయము, ముప్పిరిగొన్న భీతి సంప్రాప్తమవుతవి. 8. 9, 10 తేదీలు మంచివి. ఆర్ద్ర-అకారణ శత్రుత్వము. 7 ఇష్టమిత్రిగోష్ఠి మనో వైకల్యము. పునర్వసు-కించిద్ధనలాభము. 7 బంధు దర్శనము చంచల మనస్సు. ఇష్టమిత్రిగోష్ఠి తొందర మాటలు.

కర్కటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. అరోగ్యము మేలుగా ఉంటుంది. లాభము ఇనుమడించియుంటుంది సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని స్థాన చలనము, హాని, దండుగలు సంప్రాప్తమవుతవి. 4. 5, 6 తేదీలు మంచివి. పుష్యమి-యత్నీకృత కార్యాలస్యము. 7 బంధు దర్శనము పుణ్యకథాశ్రవణము. 8 ఇష్టమిత్రిగోష్ఠి ఇతరులవలనక్రమ. ఆశ్లేష క్రయవిక్రయ మూలక ధన లాభము. 4 ఇష్టమిత్రిగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 8 బంధు దర్శనము మృదు మధుర పదార్థ భక్షణము ఇష్టమిత్రి గోష్ఠి రసలత్యము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఐశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని నిర్బంధ పరిస్థితి, హాని, క్లేశము, ఇనుమడించిన వ్యయము సంప్రాప్తమవుతవి. 9 10 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. మఘ-మాతన వ్యాపార ప్రయత్నము. 4 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము-8 బంధు దర్శనము దూర వార్తా శ్రవణము 9 ఇష్టమిత్రిగోష్ఠి శుభ వార్తా ప్రసంగము. పుబ్బ-యత్నకార్య దీక్ష 5 ఇష్టమిత్ర గోష్ఠి సాహసకార్యాచరణము. 9 బంధు దర్శనము శుభ వార్తలు వినుట. ఇష్టమిత్ర గోష్ఠి శయ్యాభోగము. ఉత్తర-యత్నీకృత కార్యసాధనము. 5 బంధు దర్శనము ధనలాభము. 9 బంధుదర్శనము విద్వద్గోష్ఠి 10 ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము. ఆరోగ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అనారోగ్యము వెన్నంటియుంటుంది. విరోధము, ఖేదము, హాని, పీడ సంప్రాప్తమవుతవి. 4, 5 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. హస్త-నూతన కార్య నిర్మాణము. 6 ఇష్ట మిత్రి గోష్ఠి ఉత్సాహము. 10 బంధు దర్శనము ధన లాభము ఇష్టమిత్రి గోష్ఠి చిత్రవస్త్ర ధారణ. చిత్త-ప్రయత్నముతో కార్యసాధనము 6 బంధు దర్శనము అన్యకులజులతో పరిచయము 10 బంధు దర్శనము సంగీత సరస సల్లాపములు.

తుల:

చిత్త 3.4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. జయప్రదమైనకాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని అవమానము, ద్విగుణీకృతసంతాపము, అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 8, 9. 10 తేదీలు మంచివి. స్వాతి-ఆకస్మిక ధనవ్యయము 7 ఇష్ట మిత్రి గోష్ఠి కలసివచ్చినపని చెడుట. విశాఖ-ఆత్మ బంధు వైషమ్యము 7 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రిగోష్ఠి చోరభీతి.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది జయప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. స్త్రీ లాభము సమకూరుతుంది. కాని అపరాధము, దరిద్రదశ సంప్రాప్తమవుతవి. 9, 10 తేదీలు మంచివి. అనూరాధ-ప్రాణమిత్రివైషమ్యము. 7 బంధుదర్శనము శరీరశ్రమ. 8 ఇష్టమిత్రి గోష్ఠి శరీర పీడ. జ్యేష్ఠ-ధన విషయమై ప్రయత్నము. 4 ఇష్టమిత్రిగోష్ఠి ఘనకార్య ప్రయత్నము 8 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తు లాభము ఇష్టమిత్రి గోష్ఠి మంద వ్యవహారములు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఈరాశికి ఒక్క-గ్రహమూ బాగా లేదు. కార్యవిఘ్నములు, ధననష్టము. హాని, అనారోగ్యము, ముప్పిరిగొన్న భీతి, విడువని వ్యయము సంప్రాప్త మవుతవి. 6,7,8 తేదీలు మంచివి. మూల-రాజకీయ వ్యవహారజయము. 4 బంధు దర్శనము ధననిక్కచ్చి. 8 బంధు దర్శనము సత్కథాశ్రవణము. 9 ఇష్టమిత్ర గోష్ఠి శయ్యాభోగము. పూర్వాషాఢ-రాజకీయ వ్యవహార జయము. 5 ఇష్టమిత్రిగోష్ఠి కార్యాటకము 9 బంధు దర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము ఇష్టమిత్రి గోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము. ఉత్తరాషాఢ- మిత్రజన సహాయము. 5 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ 9 బంధు దర్శనము వర్తకజన స్నేహము. 10 ఇష్టమిత్రి గోష్ఠి కేళీవిలాసము.

మకరం:

ఉత్తరాషాఢ 2. 3, 4 పాదములు. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము, ద్విగుణీకృత క్లేశము, ద్విగుణీకృతమైన ఆవస, విడువని వ్యయము సంప్రాప్త మవుతవి. 8, 9, 10 తేదీలు మంచివి. శ్రవణం-సంగీత సాహిత్య సరససల్లాపముల యందు ఆసక్తి. 6 ఇష్టమిత్రి గోష్ఠి శుచియైన వస్త్రధారణ 10 బంధుదర్శనము ధన లాభము ఇష్టమిత్రి గోష్ఠి స్త్రీసౌఖ్యము. ధనిష్ఠ-మిత్రజన సల్లాపము. 6 బంధుదర్శనము అమితాహార భక్షణము, 10 బంధు దర్శనము మతి మరపు.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కాని హాని, భీతి, క్లేశము, శోకము, వ్యసనము సంప్రాప్తమవుతవి. 10వ తేదీ మంచిది. శతభిషం-మచుకులైన మిత్రుల వల్ల మోసము. 7 ఇష్టమిత్రిగోష్ఠి బద్ధకము. పూర్వాభాద్ర-విచిత్ర వస్తులాభము. 7 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్రి గోష్ఠి అతినిద్ర.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఆభరణ ప్రాప్తి యుండగలదు. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఇనుమడించిన కలహము, చిత్త చాంచల్యము, తిప్పట సంప్రాప్త మవుతవి. ఉత్తరాభాద్ర-రాజకీయ వ్యవహార భీతి. 7 బంధుదర్శనము సాధుజన సందర్శనము 8 ఇష్టమిత్రిగోష్ఠి స్త్రీ వివాద. రేవతి-రాజకీయ వ్యవహారాటంకము. 4 ఇష్టమిత్రి గోష్ఠి విత్త వార్తలను వినుట. 8 బంధుదర్శనము దేవతాభక్తి ఇష్టమిత్రి గోష్ఠి విచిత్రి వస్తు సందర్శనము.

బాల విహార్

బాలలు: ఆటలు

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ,

బడి అన్న తరువాత-అక్కడ నేర్చేది అక్షరం ముక్కలు మాత్రమే కాదు. సంగీతం, తోటపని, డ్రాయింగు, ఆట-పాట-మొదలైనవెన్నో నేర్చుతుంటారు బాల బాలికలు కూడా. చదువు మీద కంటే, యీ ఇతర వాటిమీదనే తమ దృష్టిని లగ్నంచేసి, ఎంతో ఉత్సాహం చూపుతుంటారు.

ప్రపంచంలో ఎన్నో వస్తువులు వున్నాయి. ఉదయం నిద్రలేచినప్పటి నుంచి తిరిగి నిద్రపోయే వరకు ఎన్నెన్నో పనులు చేస్తుంటాం. ప్రధానమైనదంటూ, ఒక వృత్తి వున్నప్పటికీ-దానితోపాటు మిగతా విషయాలన్నింటి మీదనో మన దృష్టిని లగ్నం చేస్తుంటాం. ఉదాహరణకు నాన్నగారిని చూద్దాం. ఆఫీసుకు వెళ్ళటం, ఆఫీసు పనులు చూచుకొనటం, వారి ప్రధానమైన పని. కాని ఆఫీసు అయిపోగానే, వారు కూడా సరదాగా పార్కులు వెళ్లటమో, నవలలు చదవటమో లేదా పిల్లల దగ్గర కూర్చుని "క్యారమ్స్" ఆడటమో చేస్తూ వుంటారు.

అందువల్ల ప్రతి మనిషికి-పిల్లలకు, పెద్దలకు కూడా-వారి వారి ప్రధానమైన కార్యక్రమాలతో బాటు మరికొన్ని ఇతర పనులుంటాయి. అవి వ్యక్తులనుబట్టి,వయస్సును బట్టి, వృత్తులనుబట్టి మారుతూవుంటాయి.

అదే విధంగా బాల బాలికలకు పాఠాలు చక్కగా చదువుకోని, పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవటమే ప్రధానమైన వ్యాపకం. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే, పిల్లలకు అన్ని టికన్నా చదువే ముఖ్యమన్న మాట.

కాని పాఠశాలల్లో నేర్పేది యీ చదువు మాత్రమే కాదు. పైన చెప్పుకొన్నట్లు, ఆట పాటలు, మంచి-చెడూ, అన్నీ నేర్పుతారు. వీటివల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. పగలల్లా ఆఫీసు పనితో విసిగిపోయిన నాన్నగారికి, పార్కు కెళ్లటంవల్ల ఎంతో ప్రయోజనం వుంటుందని తెలిసుకున్నాం. అదే విధంగా, సాయంత్రం పరకు స్కూల్లో పాఠాలతోను, పుస్తకాలతోను సతమతమయిన మనకు ఈ పాశ్చాత్యేతర కార్యక్రమాలన్నీ ఎంతో హాయిని, ఆనందాన్ని కలుగజేస్తుంటాయి.

అభిరుచులనుబట్టి, అభిప్రాయాలనుబట్టి ఎవరికి నచ్చిన వాటిని వారు ఎన్నుకొంటూ వుంటారు. కొందరు చిత్రలేఖనంపైనే మోజు బడతారు. మరి కొందరు గ్రంథాలయానికి వెళ్ళి, కొత్త పుస్తకాలకోసం వెతుకుతూ వుంటారు. కొందరికి వార్తా పత్రికలు, వార పత్రికలు అంటే ప్రాణం.

కాని సహజంగా, యీ రోజుల్లో బాల బాలికలందరూ ఆటలమీద కూడా తమ మనస్సును లగ్నం చేస్తుంటారు. హాకీ, ఫుట్ బాల్, క్రికెట్-ఎవరికి నచ్చిన ఆటలను వాళ్ళు ఎన్నుకొని, తీరిక సమయాల్లో ప్రాక్టీసు చేస్తూవుంటారు.

మొత్తంమీద ఆటలంటే అందరికీ ఇష్టమే. ఒకరికి నచ్చిన ఆట మరొకరికి నచ్చకపోవచ్చును. కాని, అందరూ ఎప్పుడెపుడు న్యూకులుగంట మ్రోగుతుందా, ఎప్పుడెప్పుడు ఆటలకు వెళదమా అని ఎదురుచూస్తుంటారు. ప్రధానంగా, హైదరాబాదు లాంటి ప్రసిద్ధ నగరాల్లో ఆటలంటే మోజుపడని తమ్ముళ్ళు, చెల్లాయిలు చాలా అరుదు. ఈ వాతావరణమే బాల బాలికలను ఆటల్లోకి దింపుతుంది.

ఈ ఆటలవల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయి. ఉదయం నుంచి పాఠాలతో విసిగిపోయిన మనసులకు ప్రశాంతత, విశ్రాంతి లభిస్తుంది. ఇది మొదటిది. సహజంగా ఎత్త ఇరవై నాలుగు గంటలు చదివేపారికయినా,

అందరం ఆడుకొనే సాయంత్రం వేళల్లో చదువుకోవటానికి మనసొప్పదు. అందువల్ల ఆటలే ఆడుతూ వుంటారు. కొంచెం హుషారుగా వుండి, ఎప్పుడూ వుత్సాహంగా వుండే పిల్లలకయితే ఆటలిచ్చే ఆనందం మరేదీ ఇవ్వలేదని అనిపిస్తుంది ఒక్కోసారి.

ఈ ఆటలవల్ల మరో ప్రయోజనం కూడా వుంది. ఇది మంచి వ్యాయామం. ముఖ్యంగా ఉదయాన్నే లేచి కసరత్తు చేసి, బిస్కీలు తీయనివారికి ఇదే చక్కని వ్యాయామము. దేహంలోని రక్తనాళాలలో శుభ్రమైన రక్తం ప్రవహిస్తూ వుండాలన్నా, మంచి ఆరోగ్యం రావాలన్నా-ఆటల్లో పాల్గొని తీరటం ఎంతో మంచిది.

ఇది గమనించి మన ప్రభుత్వవారు దాదాపు అన్ని పాఠశాలల్లో బాలబాలికలు విధిగా ఆటలాడి తీరాలన్న నియమాన్ని వుంచారు. అవి చక్కని ఫలితాలను ఇస్తున్నాయని, బాలలందరిలో చక్కని ఆరోగ్యాన్ని పెంపొందింపచేస్తున్నాయని అర్థమవుతుంది.

భావి భారత దేశాన్ని తీర్చి దిద్దుకోగల నేటి బాలలకు చదువుతోపాటు చక్కని ఆరోగ్యం, చురుకుదనం ఎంతో అవసరం.

-అన్నయ్య

(3 వ పేజీ తరువాయి)

రిజల్టు చూస్తాం—"అరే పోయిందని!" అనవసరంగా బాధపడటం—ఇత్యాది విషయాలు చాలా గమ్మత్తులో జరుగుతూంటాయి మరి!!!

అటువంటిది సినిమాల్లో "హీరో" అన్నగారో, నాన్నో పేరు తీసి అందర్నీ పిలిచి "యూనివర్సిటీకి ఫస్టు వచ్చావురా!" అని సెకండులో అనేస్తాడు.

నిజమేమరి లేకపోతే మరి "హోప్ వేకెన్సీ!" బోర్డు చూడాలి. హీరోయినను (లజాధికారి బిడ్డ సాధారణంగా అనుకోండి) ఏదో అపాయంలోంచి రక్షించడం-తర్వాత వివాహం యిత్యాది-క్రమంగా అనుమానం-శిక్ష-జైలు-పెద్ద స్టంటు సోములాంటి వాణ్ణి కాస్త చక్కగా వున్నా మన హీరోలే-అంతంలో- "ఢాం"మని ఓడించి పారేయడం!! జరగాలి గదా మరి!!

అది డిగ్రీల వరకూ అనుకోవలసింది. ఇంక యీడాక్టర్లే డ్యూయెట్లు పాడేటప్పుడు చూపేభంగిమలు అవీ చూస్తే మరీ ఆశ్చర్యంగా వుంటుంది! అసలు డాక్టరు ఎంత డిగ్నిఫైడుగా వుంటారు కదా మరి! కనీసం వుండాలి!! అటువంటిది ఎంత ప్రేమ డ్యూయెటైనా-అలా కోతిగంతు వేస్తారా అని కొందరుఅభిరుచితెలియని అజ్ఞానుల కనిపించడం కూడా కద్దు! ఏదో "బాబీ"లో దేవ్ ఆనంద్ లాటి హీరోలు పిచ్చి డ్యాన్సులు చేసినా ఒప్పుతుంది.

గతనెల 31 వ తేదీన రవీంద్రభారతి థియేటర్‌లో డాక్టర్ బి. గోపాలరెడ్డివ్రాసిన "రవీంద్రుని నాటికలు" అను గ్రంథాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. అదేరోజు ఆథియేటర్‌లో "జైభవాని" అను తెలుగు నాటకం ప్రదర్శింపబడినది.

పెద్దకథ

అనుబంధాలు

సుజనరుమారి

(గత సంచిక తరువాయి)

కస్తూరి మించి దృష్టి మామయ్య మీదకు మళ్ళింది. మామయ్య ఇంటికి రాగానే తనని గురించి ఎప్పుడూ అడగకపోయినా. ఎప్పుడయినా తను యింటికి రావటం ఆలస్యమయితే తనని గురించి యిల్లంతా అడిగేవాడనీ కస్తూరి అప్పుడప్పుడూ చెప్తుండేది. తనకు ఈ యిల్లంతా ఈ మాత్రం సానుభూతయినా చూపించేవాళ్ళొక్కవారైనా వున్నారని తను అనుకునేవాడు.

ఇవ్వాళ యింటికివస్తే కాసేపు చూస్తాడు. తను ఎంత సేపటికీ యింటికి రాకపోతే అత్తయ్యతో లేక కస్తూరితో ఆడుగుతాడు. కస్తూరియితే "ఏమో! నాన్నా! ఎక్కడకు వెళ్ళాడో నాకుతెలియదు" అంటుంది. అత్తయ్య అయితే "ఏమోనండీ నాకేం తెలుసు. యీ యింట్లో నేను వాణ్ణి జాగ్రత్తగా చూస్తా నికేనావుంది.... ఇక నాకు వేరే పనులేవీ లేవా ఏమిటి? అయినా వాడికి యిప్పుడు యిట్లు కనబడుతున్నదే మిటి! ఎప్పుడూ బజార్లవెంట తిరగటం-చదువురాని బడుద్ధాయి వెధవలతో ఆడటం కావాలిగాని....తిండి తినటానికి ఉరికిగా యీ పూట కూళ్ళకొంపకాటి. వాడి బాబు ఏమీ యివ్వకపోయినా-మీరు వున్నారుగా అడిగినదల్లా తెచ్చివ్వటానికి. వెధవపోతోయాడు లేండి. అయినా నా పిచ్చిగానీ-వాణ్ణెక్కడకుపోతాడు. కాసేపు అక్కడక్కడా తిరిగి ఆలికాగానే మళ్ళా ఇక్కడికొస్తాడు. రానీండి మరెక్కిలిరగదంతాను" అంటుంది....తనను వెతకటానికి బయలుదేరే మామయ్యను వాటస్తూ తన ప్రసంగాన్ని ఆపక ఇంకా తనను నానామాటలూ అని తిడ్తుంది."శనిరత ఇంట్లో నుంచి విరగడైతే ఈ రోజుతోనైనా, వాళ్ళ నాన్న పోయిన తరువాత ఆవిడగారు తిష్ఠవేసి ది.... ఆవిడ పోయిన తరువాత వీడు తిష్ఠవేశాడు. యిక నుండయినా మనుషులయిగా వుండొచ్చు...." అని అంటుంది.

అయినా అత్తయ్య మాటలు వినకమామయ్య తనకోసం వెతుకుతాడు. తను కనబడకపోతే బాధపడతాడేమో. చిన్నప్పటి నుండీ తరచు ఏం చాదు. తనమీద అతనికున్న ప్రేమను తన ఎదుట వ్యక్తం చేయకపోయినా హృదయంలోనైనా ఏదో ఒక మూలమూలనైనా కొంచెం ప్రేమవుంటుంది. తనని గురించి మామయ్య బాధపడతాడేమో. తను వెళుతూంటే మామయ్యకుతనస్మృతిగా యీ బాధను ఆయన హృదయంలో ఉంచిపోతున్నాడా!

ఈ భావం జ్ఞప్తికి రాగానే శర్మ మనస్సు ఎంతో బాధపడ్డది.

తనని గురించి ఏ విధమైన సవధి ప్రాయలేదు కాబట్టి అత్తయ్యకు తను వెళ్ళిపోయినా ఇష్టమే....క్రూరురాలు....చండాలి.

ఏం! రామారావుకుమటుకు తల్లి దండ్రులు వున్నారా. వాడు వాళ్ళ మామయ్య యిల్లా వుండటంలేదు.... వాళ్ళు వాణ్ణి కన్నకొడుకులా చూడకోవటం....ఎంత ప్రేమగా చూడటంలా....

అది అతని అదృష్టం....ఇది తన దురదృష్టం....దీనికి ఎవరు కర్తలు?

యిలా ఆలోచిస్తూ హఠాత్తుగా తలెత్తాడు.

కాళ్ళు తనను చివరకు స్టేషనుకు చేర్చాయి. స్టేషన్‌లో అడుగుపెట్టి మళ్ళా ఆలోచనలో పడ్డాడు.

తిరిగి యింటికి వెళదామా అని పించింది.

మళ్ళీ యింటికి వెళ్తావా! సిగ్గు లేదూ! ఇంతసేపూ స్టేషనుకువచ్చి తిరిగి వెళ్తావా! ఏ మొహం పెట్టుకుని అక్కడికివెళ్ళి మళ్ళీ ఆనరకకూపంలోకి ప్రవేశించకు. ఇప్పుడు యింటికివెళ్తే అన్నం పెట్టకుండా ఇంతసేపూ ఎక్కడకు వెళ్ళావని తిట్టి యింకా బాగా కొడుతుంది, ఆ బాధలు భరించలేవు. ఈ ఆలోచనలన్నీమాని ఎక్కడికైనా వెళ్ళిపో!" అంది తిరిగి మళ్ళీ మనస్సు.

తలెత్తి చూశాడు. ఎదురుగా రైలు కదలటానికి సిద్ధంగావుంది. ఎదురుగా వున్న కంపార్టుమెంటులోకి శరీరాన్ని నెట్టేశాడు శర్మ. రైలుకదిలింది మానసులు నిర్ణయించిన తన గమ్యం కేసి మెల్లగా సాగారింది.

రైలు స్పీడందుకుంది.

పెట్టంతా కలయజూశాడు శర్మ. పరుపులువున్న బెర్తులువున్నా. చక్కని ముసలి వ్యక్తి తప్ప ఆ బెర్తులో యింకెవ్వరూలేరు. అతని ఆకారాన్ని దూస్తే నాగా ఆస్థితిన్న వాడిలాకనుపించాడు.

అతనివరకూ కిటికీలోనుండి బైటకు చూస్తున్న ఆ వ్యక్తి అలికిడి విని తలయిటుత్రిప్పి శర్మవంక జూశాడు.

సుఖోచనముల మాటు నున్న కళ్ళనుండి అన్యథాయైన అపదన పడుతుందని శర్మ గ్రహించనాడికి అంతో దీపు పట్టలే....కానీ తన వంక జూసిన మరుక్షణంలో అతని ముఖం ఆనందముతో నిండి దీపించింది.....తన్ని చూచిన క్షణం లో ఆనందం అతనికి కలగటానికి కారణమేమో శర్మకు గోచరించలేదు,

ఆయన తనవంక చూస్తూ "నాయనా ఇటురా" అని పిల్చాడు. శర్మ ఆయన దగ్గరకు నడిచాడు....అతని ప్రక్కనే కూర్చున్నాడు.

"నీ పేరేమిటి" అని అడిగాడు ముసలాయన శర్మని.

"శర్మ....!"

"ఏం చదువుకున్నావు...."

"మూడవఫారం...."

"ఎక్కడ నుంచి వస్తున్నావు...." శర్మ చెప్పాడు.

"ఎక్కడకు పోతున్నావు...."

ఏమో! ఎక్కడకు పోతున్నానో తనకు తెలియదు? ఒక గమ్యస్థానమంటూ ఏమీ నిర్ణయించుకుని తాను బైలుదేరలేదు. తనకు తెలియకుండానే తనలో ప్రవేశించిన శక్తి ఏదో అధికారయుక్తంగా ఆజ్ఞను జారీచేసి తన్నీ రైల్లోకి ప్రవేశి పజేసింది....కానీ ఎక్కడకు పోవాలో....అసలుతనకూ తన ప్రయాణ మెంతవరకో తనకు తెలియదు....తాడు తెగిన గాలిపటంలా అయింది తన జీవితం.

శిక్కు మొఖంపేసి ఆయన వంక జూశాడు శర్మ.

"ఎక్కడకు పోతున్నావో చెప్పు నాయనా" అన్నాడాయన తిరిగి.

"ఏమోనండీ....నాకు తెలియదు" తలదించుకుని అన్నాడు శర్మ.

ఆయన ఆశ్చర్యపోతూ, "యింటినుండి పారిపోయివస్తున్నావు కదూ! నీ అమ్మా నాన్నా నీకోసం వెతకరూ యిలాంటి పని చేయవచ్చా బాబూ-చిన్న వాడివి నీకేం తెలియదు. ప్రక్క స్టేషనులో దిగి యింటికి వెళ్ళిపో...." అన్నాడు సానుభూతిగా చూస్తూ.

మళ్ళీ తిరిగి వెళ్ళటమనేది యింక ఈ జన్మలో లేదు. ఎందుకు వెళ్ళాలి? వెళ్ళి అక్కడి బాధలన్నీ తను భరించలేడు. తను ఆ నరకకూపంనుండి వెళ్ళిపోతుంటే యీయన యింటికి వెళ్ళుమంటాడేమిటి. అయినా తన బాధలు యీయనకేం తెలుసు. శర్మ కళ్ళ బడి నీళ్ళు తిరిగాయి.

ఆయన తన్ని దగ్గరకు తీసుకుని "నీ అమ్మా-నాన్నా లేరా! ఎందుకు ఏడుస్తావు! నాకు చెప్పు...." అన్నాడు తన కళ్ళలో నీళ్ళు తిరగడం చూసి.

అమ్మా నాన్న లే వుంటే తనకీ గతి పట్టేదికాదు. తను ఇన్ని బాధలు పడటం, పారిపోవటం, ఏడవటం అనేవి జరిగేవేకావు. తలెత్తి ఆయన వంక జూశాడు....తన సమాధానం వినాలని కుతూహల పడుతున్నట్లు తోచింది. మెల్లగా నిట్టూర్చి, కళ్ళు తుడుచుకుని తన చిన్నప్పటి నుండీ యిప్పటివరకూ జరిగిన సంగతులన్నీ చెప్పాడు.

అంతా విని ఆయన ఆలోచనలో పడ్డాడు. శర్మ కిటికీకేసి బైటకు చూస్తూ కూర్చుండిపోయాడు.

ఒకసారి శర్మ వంక చూచి తన వాచ్ కేసి చూచుకున్నాడు గోవిందరావు. నాలుగు గంటలు చూపుతోంది వాచీ. ఇంకో గంట ప్రయాణం చేయాలన్నమాట అనుకున్నాడు మనస్సులో గోవిందరావు... ఏదో స్ఫురించిన వాడిలా శర్మవంక జూసి కొంతసేపు ఆలోచనాతరంగాలలో తేలియాడాడు.

శర్మ చరిత్ర అతని హృదయంలో ఒక వీణని నాదం కలిగించింది. సానుభూతి కలిగింది. అచ్చు తన కొడుకులా వున్నాడు.

తనకు పది ఆడుకలకు పైగా ఆస్తి వుంది. బాగావయస్సు ముదిరినతర్వాత కలిగిన ఏకైక పుత్రుడిని తనూ, తన భార్య సుశీల ఎంతో అల్లారుముద్దుగా ప్రేమగా చూచుకునేవారు. సామాన్యంగా మానవులు అతి ప్రియంగా చేసేపనులు చూస్తూంటే వాటినే చేసేవారి నుంచి తొందరగా దూరం చేస్తాడు. అలాగే-ఉన్నట్టుండి ఒకరోజు మాతాత్తుగా జబ్బుచేసి మరుక్షణం తమిస్రిదరీ దుఃఖసముద్రంలో ముంచి కన్నుమూశాడు. అప్పటి నుంచి తన భార్య సరిగ్గా అన్నం తినేదికాదు.... చిక్కిశల్యమైది....ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూనో-ఏడుస్తూనో వుండేది. పోనీ ఎవరికైనా పెంచుకుందామా అంటే అటు తనవైపునగానీ-యిటు తన భార్య వైపుగానీ కావలసినవాళ్ళకు పిల్లలులేరు (పెంచుకోవటానికి). సరే ఎవరికైనా తన, తన భార మన్న స్నేహితులకు వచ్చిన పిల్లవాడిని పెంచుకోవచ్చనుకున్నాడు. తన ఆలోచన చెప్పగానే వెంటనే వొప్పేసుకుంది సుశీల. ఆ మర్నాడే ఏదో పనిమీద బైలుదేరి పని పూర్తవగానే యీ రైల్లో వస్తున్నాడు.

దారిలో శర్మ ఎక్కాడు ఆయన కూర్చున్న కంపార్టుమెంటులోనే.

శర్మని పెంచుకుంటే బాగుంటుంది. యీ ఆలోచన అతని మనస్సులో తళుక్కుమని మెదిలి ఆనందాన్ని కలుగజేసింది....కుర్రవాడు చక్కనివాడు. బుద్ధిమంతుడు లాగున్నాడు. అచ్చు తన కొడుకు పోలికలే ఉన్నాయి కాబట్టి సుశీల వెంటనే వొప్పేసుకుంటుంది. శర్మ వంక జూశాడు.

అప్పటివరకూ కిటికీగుండా బయటకు చూస్తున్న శర్మ అప్పుడే గోవిందరావు వంక జూశాడు.

శర్మని దగ్గరకు తీసుకుని "టిక్కట్టు పెట్టుకున్నావా! అనడిగాడు.

టిక్కట్టు హా! అనుకున్నాడు శర్మ. ఈ జన్మకు టిక్కట్టుకూడాను. మిఠాయి కొనుక్కోడానికే డబ్బులు ఇచ్చేదికాదు అత్తయ్య. అలాంటి తనకు యిప్పుడు టిక్కట్టు కొనుక్కోవడానికి డబ్బు లెలావస్తాయి.

లేదన్నట్లు తలూపాడు.

రైలు ఏదో స్టేషనులో ఆగింది. ఆయన బైటకువెళ్ళి ఏవో రకరకాల మిఠాయిలూ, బిస్కెట్లు కొనుక్కోవచ్చాడు. తన దగ్గిరపెట్టి తినమన్నాడు. అన్నీ తనకు క్రొత్తగానే వున్నాయి. అలాంటివి తనెప్పుడూ చూడలేదు.

బాగా ఆకలివేస్తోంది....మెల్లగా వొకటొకటి తీటూ కూర్చున్నాడు. ఆయన తనవంకే చూస్తూన్నాడు.

"మీరూ! తినండి." అంటూ కొన్నిటిని ఆయన దగ్గిరకు జరిపాడు.

ఆయనటూ "శర్మా! నాతో పాటు మా ఇంటికి వస్తావా!" అన్నాడు.

ఎందుకన్నట్లు చూశాడు శర్మ.

"ఇకను నీవు మా యిట్లోనే వుండవుగాని....నిన్ను నేను నాకన్న కొడుకులా చూచుకుంటాను....కొడుకులు లేరనే బెగను తీర్చి నువ్

ఇండియా నుంచి బ్రిటన్‌కు ఇనుపరాయి ఎగుమతి

లండన్, ఆగస్టు 3

ఇండియా నుంచి బ్రిటన్‌కు ఇనుప రాయి ఇంకా ఎక్కువగా దిగుమతి

నేటి రాత్రి

అన్నపూర్ణా వారి

చదువుకున్న అమ్మాయిలు

(తెలుగు)

తా: నాగేశ్వరావు, సావిత్రి, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, సూర్యకాంతం.

జగత్

(సైదాబాద్) హైదరాబాద్.

ఆటలు: 2-45, 6-15, 9-30,

7 వ సంయుక్త వారం

ఆర్. సి. తల్వార్స్:

ఏక్ దిల్ సౌ అఫ్సానే

నిర్మాత, దర్శకుడు: ఆర్. సి. తల్వార్.

సంగీతం: శంకర్-జైకిషన్.

తారాగణం: రాజ్‌కపూర్, వహీదా రెహమాన్, లలితాపావర్, టున్‌టున్.

అశోక్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్

మరియు

రీగల్- పురానీహవేలీ

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

మెసర్స్ కలఁసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు నెం. 41412 (422 62)

హైదరాబాద్, ఆగస్టు 3

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	57-00 59-00
గుజ్జలు	30-00 62-00
19 నంబర్లు	56-00 57-50
దొడ్డబియ్యం	51-00 52-00
బసంగి	47-00 52-00
నానకరాములు	52-00 64-00
గొట్టెబియ్యం	44-00 48-00
ఎ4 నంబర్లు	
25.కె.కె. బియ్యం	
కొత్తసాంబర్లు	64-00 73-00
పాతసాంబర్లు	68-00 77-00
కుసుమబియ్యం	59-00 61-00
వచ్చన్నలు	33-00 35-50
చట్టిజొన్నలు	31-00 36-00
తెల్లజొన్నలు	40-00 45-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	63-00 66-00
కందులుచిన్నవి	55-00 59-00
మినుములు	58-00 65-00
సెనగలు	45-00 46-50
పెసలు	38-00 45-00
ఉలవలు	30-00 30-50
తెల్లం	87-00 100-00
మిరపకాయలు	220-00 275-00
చింతపండు	45-00 65-00
వుల్లిగడ్డ	20-00 27-50
యెల్లిగడ్డ	70-00 85-00
తెల్లనువ్వులు	80-00 99-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	45-00 47-00
ఇలాచిపల్కు పెద్దది	104-00 107-00
ఇలాచిపల్కు సం॥15 కి	70-00 79-00
బన్సీగోధుమలు	51-00 65-00
శర్బతిగోధుమలు	50-00 55-00
కందిపప్పు పెద్దది	82-00 87-00
కందిపప్పుచిన్నది	77-00 79-00
సెనగపప్పు	53-00 56-00
మినుపపప్పు	90-00 99-00
పెసరపప్పు	58-00 64-00
పల్కు నూనె 10కిలో	17-50 17-75
కల్నిపిండి	25-50 25-75
ప్రతి గింజలు	34-00 37-00

కావలెనని వాంఛించుతున్నది బిటన్.

కామన్స్ సభలో బిటిష్ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఫెడరిక్ ఎర్రోల్ ఈ సంగతి చెప్పారు.

దిగుమతి సుంకముల వంటి అవరోధాలు లేకుండా ఇండియా నుంచి ఇనుపరాయి బిటన్ కుదిగుమతి కావచ్చు

వాణిజ్యావసరాల దృష్ట్యా ఎంత ఇనుపరాయిని బిటన్ కుదిగుమతిచేయవలసినది నిర్ణయించడం జరుగుతుంది.

బ్రిటన్‌లో ఉక్కుపరిశ్రమ ప్రయోజనముల దృష్ట్యా ఇనుపరాయిని ఎక్కుడ కొనవలసినది నిర్ణయించే అధికారమును బిటిష్ ఇనుమూ ఉక్కు సమాఖ్యకు వదలివేయడం సమంజసమని వివరించినారు శ్రీ ఎర్రోల్.

ఇ.ఎమ్.ఇ. కేంద్రం ఆఫీసర్లు, సభ్యులు ఆగస్టు ఒకటవ తేదీన ఇచ్చిన "విందుకు" రాష్ట్రపతి రాధాకృష్ణన్ విచ్చేసినప్పుడు తీసినచిత్రం.

స్కాపుల్జీ నగర పునర్నిర్మాణానికి విదేశీ సహాయం

అర్థించాలని యుగోస్లేవియా కమ్యూనిస్టు లీగ్ నిర్ణయం

బ్రియోనీ, ఆగస్టు 3

ఇటీవల సంభవించిన భూకంపం ఫలితంగా సర్వనాశనమైన స్కాపుల్జీనగర పునర్నిర్మాణానికి సహకరించడానికి భారీఎత్తున విదేశీ సహాయం అర్థించాలని యుగోస్లేవియా కమ్యూనిస్టు లీగ్ నిర్ణయించింది.

లాల్‌దర్వాజా యువజన సంఘం ఎన్నికలు

హైదరాబాదు, ఆగస్టు 3

లాల్‌దర్వాజా యువజన సంఘం (1963-64) సంవత్సరమునకు ఈ క్రింది అధికారసభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు డి. లక్ష్మరాజువైద్య అధ్యక్షులు, రంగధనంజయ్య, కె. మురళీమోహన్: ఉపాధ్యక్షులు, ఎస్. విద్యాసాగర్: ప్రధానకార్యదర్శి, కె.లక్ష్మీనర్సయ్య, యు.గోవిందరావు: సహాయకార్యదర్శులు, జె.అభిమన్య: కోశాధిపతి, మరియు 14 గురు కార్యవర్గ సభ్యులు ఎన్నికైనారు.

ఆర్మూరు సమితిచే రు. 1 లక్ష తక్కావీ అప్పులు మంజూరు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, ఆగస్టు 3

తక్కావీ అప్పుల మంజూరుగురించి ఆర్మూరు బ్లాకు దాదాపు లక్ష రూపాయలు విడుదల చేయుటకు నిశ్చయించినది. ఈ డబ్బు సెప్టెంబరు నెలలోపున వినియోగించవలసినదని స్థాయీసంఘం నిర్ణయము తీసుకొన్నది. ఆయిల్ ఇంజన్‌లు, ఎలక్ట్రిక్ మోటారులకు ప్రాధాన్యము ఇవ్వబడుననీ క్రొత్త బావులు త్రవ్వుటకు, పాతబావుల మరమ్మత్తులకుకూడ అప్పు ఇచ్చుటకు విచారించబడుననీ తెలుస్తున్నది.

జోజఫ్ సైకిల్ విన్యాసం

నిజామాబాద్ పట్టణములోని మల్టి పర్పస్ హైస్కూల్ గ్రౌండ్‌లో శ్రీ జోజఫ్ అనువ్యక్తి విరామంలేకుండా వారం రోజులు సైకిల్ నడుపుటకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి అధ్యక్షతన బహిరంగ సమావేశం గత నెల 31వ తేదీన జరిగినది. మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్ ప్రారంభోత్సవం చేశారు. నిజామాబాద్ ప్రజలు రోజుకొన్ని వేల మంది ఇట్టిదృశ్యములనుతిలకించుచున్నారు.

నిజామాబాద్‌లో తిలక్ జయంతి

తిలక్ ఉద్యానవనములో తిలక్ జయంతి ఉత్సవము జరుపబడినది. గాడిగల్ అను వ్యక్తి ఆధ్వర్యాన సభ కార్యక్రమము నడుపబడినది. ఇట్టి సమావేశములో మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్, మల్టీ పర్పస్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు శ్రీ రాంచందర్‌సింగ్, శ్రీ పఠాన్ అహమ్మద్ ఖాన్ మరియు ఇతర ప్రముఖులు తిలక్ జీవిత చరిత్ర గురించి ఉపన్యసించారు.

పి. గిర్రాజ్ కళాశాల ఎన్నికలు

గిర్రాజ్ కళాశాల ఎన్నికలు గత నెల 31వ తేదీన జరిగినవి. అధ్యక్షులుగా శ్రీ ఉమ్లా, కార్యదర్శిగా శ్రీ బి. కిషన్‌రావులు, శ్రీ గంగాకిషన్, టి. మల్లికార్జునరావులపైన 123, 163 మెజార్టీతో గెలుపొందినారు. ఆర్ట్సు అసోసియేషన్ కార్యదర్శిగా శ్రీఉమామహేశ్వర్‌రావు, సైన్స్‌కార్యదర్శిగా శ్రీ యం. సేతురాం, కామర్సుకార్యదర్శిగా శ్రీ భారతభూషన్‌లు ఎన్నికయినారు. నిజామాబాద్ విద్యార్థి ఎన్నికలు అతి సంరంభంగా జరుగుట ఇది మొదటిసారి అని పరిశీలకులు భావించుచున్నారు. గెలుపొందినవిద్యార్థుల నాయకులను జీపుపైన ఊరేగింపు తీసినారు.

విద్యావతులైన మహిళలకు నిరుద్యోగం

నల్లగొండ, ఆగస్టు 3

విద్యావంతులైన మహిళలలో పెక్కుమంది ఉద్యోగాలు చేయడానికి ముందుకు వస్తున్నారు. 1962 సంవత్సరం ఆఖరుకల్లా మహిళల సంఖ్య 892 నుండి 933వరకుపెరిగింది.

ఈ సంవత్సరం 5172 మంది అభ్యర్థులు తమ పేరు రిజిస్టరు చేసుకున్నారు. వారిలో 2940 మందికి ఇంకా ఉద్యోగాలు లభించలేదు. గత సంవత్సరం 848ఖాళీలు ఉన్నాయని ప్రకటించగా, ఈ సారి 1,103 ఖాళీలున్నాయని ప్రకటితమైనది. 893 మందికి ఉద్యోగాలు ఇవ్వబడినవి.

సర్దార్ జమలాపురం కేశవరావు జీవిత చరిత్ర

శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 3

తెలంగాణ జాతీయ నాయకుడుగా అశేష ఖ్యాతినార్జించిన శ్రీ సర్దార్ కేశవరావుగారి సమగ్ర జీవిత చరిత్ర వ్రాయుటకు పూనుకొనడమైనది.

ఆయన దేశసేవ, స్వాతంత్ర్య దీక్ష, ధైర్యసాహసాలు, నిరాడంబర జీవనము, సంఘసేవ, వ్యక్తిగత జీవితం, శీలసంపద మొదలైనవాటితో సంబంధం వున్న మహనీయులు సమకాలికులెందో ఉన్నారు. వారు కేశవరావు గారితో తమకున్న సంబంధబాంధవ్యాలు, వ్యక్తిగత పరిచయాలు, సహజీవన విశేషాలు. తమకు తెలిసినవి తమమిత్రులకుండి సేకరించినవి ఈక్రింది చిరునామాకుపంపి కేశవరావుగారిజీవిత చరిత్రసమగ్రముగాయథాతథముగా పొందించునట్లు సహకరించి యీ కృషి సఫలీకృతమగునట్లు గావించ ప్రార్థన. విజ్ఞాన దీపిక కార్యదర్శి శ్రీ అయ్యదేవరపురుషోత్తమరావు, 1-9-326 విద్యానగర్ హైదరాబాదు-7.

రాకెట్ల ప్రయోగ అభ్యాసం

హైదరాబాద్, ఆగస్టు 3

1962 అగస్టు 2వ తేదీన జరగాల్సిన రాకెట్ల ప్రయోగ అభ్యాసాన్ని అనివార్య కారణాల వల్ల అదేరోజిలో 9వ తేదీకి వాయిదావేయడం జరిగింది.

భారత సాంకేతిక సంస్థలకు అమెరికా పరికరాల సహాయం

న్యూయార్కు, ఆగస్టు 3

ఇండియా లోను, సమీప ప్రాచ్య, దక్షిణాసియాలోని ఇతర దేశాలలోను ఉన్న సాంకేతిక విద్యాయాల కోసం అమెరికానుంచి ప్రెసిషన్ యంత్రాల పనిముట్లు, శాస్త్ర సాధనాలు, రవితర పరికరాలు వెడుతున్నాయి.

తమ భవిష్యదభివృద్ధికి కృషి చేసుకొనే స్వేచ్ఛా ప్రియుల వ్యక్తిగత మేధాశక్తికి పోత్సాహమివ్వడానికి, వారి ఆత్మ విశ్వాసాన్ని బలపరచటానికి ఇవి పంపబడుతున్నాయి.

అమెరికన్ వ్యాపారస్థులు ఉపయోగించిన పిదప విరాళంగా పంపుతున్న పనిముట్లలో తాజాగా వెడుతున్నటువంటివి బెంగుళూరులోని ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూటుకు, పిలానీలోని (రాజస్థాన్) సెంట్రల్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగు రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కు వెడుతున్నాయి.

"స్వేచ్ఛకు పనిముట్లు [టూల్స్‌ఫర్ ఫ్రీడమ్) అనే శీర్షిక క్రింద అనుసరించబడుతున్న ఈ కార్యక్రమాన్ని అనుసరించి అమెరికన్ వ్యాపారస్థులు పంపిన వాటిలో చెప్పుకోదగిన మరొకవిరాళం ఇది: పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఉన్న శ్రీ ముళ్ళపూడి వేంకటాయుడు టెక్నికల్ ఇన్‌స్టిట్యూటుకు పంపబడిన 20 టన్నుల యంత్ర పనిముట్లు.

టూల్స్‌ఫర్ ఫ్రీడం ఫౌండేషను ద్వారా ఈ బహుమానాలు పంపబడుతున్నాయి. ఇది లాభాపేక్ష లేకుండా దేశమంతటా సభ్యులుగల పయివేటు సంస్థ. అభివృద్ధి పొందని దేశాలలో ఉత్పత్తులకు సహాయపడేందుకు శ్రద్ధ వహిస్తున్న అమెరికన్ వ్యాపారస్థులు సభ్యులుగా ఉన్న ఈ సంస్థ ప్రధాన కార్యాలయం న్యూయార్కులో ఉంది.

అమెరికన్ వ్యాపారస్థులు విదేశాలలోని సాంకేతిక, వృత్తి పాఠశాలలకు కొత్తవిగాని, ఉపయోగించినవిగాని యంత్ర పరికరాలను పంపుతున్నారు. ఈ సంస్థ ఏర్పడిన మూడు సంవత్సరాలలో ఈ విధంగా 19 లక్షల డాలర్ల విలువగల పరికరాలులో కొన్నిటిని పంపించారు. మిగతావి పంపుతారు.

ఇండియా మొదలైన దేశాల అభివృద్ధికి అనేక మంది సాంకేతిక నిపుణుల అవసరం ఉంది. వారికి శిక్షణ ఇవ్వటానికి ఆ దేశాలలోని కొన్ని సాంకేతిక పాఠశాలలకు, వృత్తి పాఠశాలలకు పనిముట్లు పంపబడ్డాయి.

కొన్ని అమెరికన్ కంపెనీలు సరికొత్త పరికరాలనే విరాళమిస్తున్నాయి. ఎందుకంటే, విదేశాలలోని సాంకేతిక పాఠశాలలు ఈ కంపెనీలు యంత్రాలు ఎంతమంచివో చూపి, వాటి వ్యాపారానికి దోహదంకలిగించగలవని వారి భావం. ఈ కంపెనీల మీద పన్నులను చాలవరకు తగ్గించడం ద్వారా అమెరికా ప్రభుత్వం వాటితో సహకరిస్తున్నది.

"టూల్స్‌ఫర్ ఫ్రీడం" కార్యక్రమాన్ని ప్రారంభించడానికి మరొక ముఖ్య కారణం ఇది:

ఈ పరికరాదులు అమెరికాలో వినియోగించటానికి పాతబడినప్పటికీ, మరొక దేశంలో అమూల్య సాధనాలుగా ఉండవచ్చు. అమెరికన్ యంత్రాలయాల్లో శీఘ్రగతిని ఆటోమాటిక్ యంత్రాలు అమర్చబడుతున్నాయి.

మీట నొక్కగానే ఎలక్ట్రానిక్ పర్యాట్లు ద్వారా యంత్రాలయంలో అన్ని పనులూ జరిగిపోతుంటాయి. అందుచేత మనుషులుండి పని చేయించవలసిన యంత్రాలు తగ్గిపోతవి.

సిద్దిపేట హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థి సంఘం

సిద్దిపేట, ఆగస్టు 8

గవర్నమెంటు హయ్యరు సెకండరీ పాఠశాలలో విద్యార్థి సంఘపు ఎన్నికలు జరిగినవి. బి. నరసింహారెడ్డి అధ్యక్షుడుగాను, జాలరాజ్ కార్యదర్శిగాను, వెంకటరావు ఫీల్డు క్యాప్టెనుగాను, హనుమంతారెడ్డి సాంస్కృతిక కార్యదర్శిగాను ఎన్నికైనారు. పైవిద్యార్థులు ప్రధానోపాధ్యాయుల సమక్షమున క్రమశిక్షణకు బద్ధులమై బాధ్యతలను నిర్వహించెదమని ప్రమాణము చేసిరి

రూ. 10,000 లు

అనేక మంది అనేక సార్లు కోరినందువల్ల "మార్గదర్శి చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్" ఈ కొత్త "చీటీ" ప్రారంభిస్తున్నది.

ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు అవసరం రాగల వ్యాపారులకు, పెద్ద ఉద్యోగులకు

ఇది గొప్ప అవకాశం!

కొద్ది మొత్తాలుగా నెల నెల నిల్వ చేసుకుని ఒకేసారి పెద్ద మొత్తం పొందవచ్చు.

పెద్ద మొత్తం పొదుపుకోలాభాలు 50 నెలలు వాయిదాలపై క్రమంగా చీర్పుకోవచ్చు.

నెలనెలా చీటీ చందా రూ. 200 లు.

50 మంది సభ్యులు 50 నెలల గడువు.

మీ చీటీలను వెంటనే రిజర్వు చేసుకోండి.

పూర్తి వివరాలకు:—

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రయివేట్ లి.

హిమాయత్‌నగర్ రోడ్: హైదరాబాద్-29

ఫోన్: 33797. (KIRON)

భారతీయ కేంద్ర నూనెగింజల సంఘం

మీ డిజైను అత్యుత్తమమైనదైతే

మీకు రూ. 5,000 బహుమతి

పేరుపెరగ కాయలను త్రవ్వే యంత్రాలలో అత్యుత్తమమైన నమూనాను తయారు చేసినవారికి రూ. 5,000 బహుమతి ఇవ్వబడును. పై సంఘము వారికి గాని, వారిచే నియమింపబడిన అధికార సంఘమునకుగాని ఈ నమూనా సంతృప్తికరముగా పనిచేసే విధానాన్ని పై సంఘమువారు నిర్ణయించిన స్థలములో, నిర్ణయించిన సమయములో ప్రత్యక్షముగా వివరించి చూపించాలి.

వచ్చిన నమూనాలు సంతృప్తికరముగా లేకపోయినట్లయితే బహుమతిని నిలిపివేసే హక్కు పై సంఘానికి వుంటుంది.

ఈ బహుమతిని గురించిన ప్రకటన వెలువడిన తేదీనుండి 3 నెలల లోపుగా ఈ పోటీలో ప్రవేశించుతున్నట్లు దరఖాస్తు చేరాలి.

ఈ బహుమతికి సంబంధించిన నియమములు, ఉప-నియమములు, దరఖాస్తు ఫారములు యీ క్రింద నుదహరించిన వారినుండి పొందవచ్చును.

కార్యదర్శి

భారతీయ కేంద్ర నూనె గింజల సంఘం

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వము

3-6-19, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 29.

DA 63/179.

4 వ సంయుక్త వారం

రాయల్ స్టుడియోస్

దేవసుందరి

తా: కాంతారావు, జానకి, రాజనాల, జయశ్రీ, పి. వి. సుబ్బారావు, శివరావు, బాలకృష్ణ.

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

మరియు లక్ష్మి- వరంగల్

అద్భుత ఆకర్షణ:

కమల్‌లో భద్రాచల సీతారామ కళ్యాణం.

రాజేశ్వర్‌లో ఏడుకొండలస్వామి మాహాత్మ్యం

— ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

ప్లాట్ అమ్మకం

నల్లకుంటలో కోఠంటి ఆస్పత్రి సమీపమున 400 చ. గజముల ప్లాటు పూర్తిగానికాని లేక 200 చ. గ.ల చొప్పున 2 ప్లాట్లుగాగాని అమ్మకమునకు సిద్ధముగా వున్నది. కావలసినవారు ఫోన్ నెం. 41250 ద్వారాగాని లేక కోఠి బస్సు స్టాండు వద్దగల మిడ్‌ల్యాండ్ బుక్ డిపోలో సా॥ 2-0 నుండి 7-0 గంటల మధ్యన సంప్రదించవచ్చును.

14 వ సంయుక్త వారం

ఉన్నతమైన విషాదాత్మక చిత్రం

టూరింగ్ టాకీస్:

కౌన్ అప్నా కౌన్ పరాయ



తా: వహీదా రెహమాన్, జానీవాకర్, విశ్వకుమార్, నిరూపరాయ్, షమ్మీ కపూర్, సోదాగర్‌సింగ్.

సంగీతం: రవి. దర్శకత్వం: సత్యేన్ బసయులు

లిబర్టీ ప్రకాష్

హైదరాబాద్ హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30 9-31

—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం

వాహినీ ఫిల్మ్స్

అనుబంధాలు

దర్శకుడు రామకృష్ణ తీసినది



అనుబంధాలు అందరికీ ఉంటాయి! బాధ్యతలు మొయ్యలేని నాడు బంధాలు పెంచుకోడం మంచిది కాదు!

దేవస్ హైదరాబాదు & లండన్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

3 వ వారం:

శ్రీనివాస్- వరంగల్

స్త్రీ లోకాన్నే అల్లల్లాడించి, స్త్రీ జాతికి పేరుతెచ్చిన అమాయక స్త్రీ గాథ:-

ప్రతి స్త్రీ చూచి, తన వారందరికీ చూపించాలి- అంటున్నారు ప్రజలు-

ఈ పై వాక్యాల నిజానిజాలు తెలుసుకోవాలంటే చూడండి!

సి. కె. సి. వారి

పతిగౌరవమే సతికానందం

[తెలుగు]

తారాగణం:- ఎస్. వి. రంగారావు, రమణాచలం, శివాజీగణేశన్, పండరీబాయి, సంధ్య, జానకి, మాలిని మొ॥ వారు.

సాగర్- హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-00, 9-30.

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్ కలదు.

ఫీ పాసులు పూర్తిగా నిలిపబడినవి

—ఉదయశ్రీ విడుదల.

తదుపరి మార్పు: రహత్- ముషీరాబాద్ త్వరలో: (సికింద్రాబాద్)

19 బసంత్ (హైదరాబాదు) సెలక్ట్ (బోలారం)

టూరింగ్ లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి

లవకుశ

రోజు 3 ఆటలు 2గం. 6గం. 9-45గం

ఫీ

25 వ సంయుక్త వారం

పుష్ప పిక్చర్స్

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: రోషన్. లిరిక్స్: సాహిర్.

ప్రభాత్- హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30. —విజయ రిలీజ్.

9-8-63 శుక్రవారం గొప్ప విడుదల

రేపటి మంచికై నేడు జీవిస్తారు.

మంచి రోజుల కై ముచ్చటిస్తారు.

కౌసల్య ప్రొడక్షన్స్

మంచిరోజులు వస్తాయి

నిర్మాత: ఎస్. బావనారాయణ

దర్శకత్వం: జి. విశ్వనాథ్

సంగీతం: కోదండపాణి

తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, చదలవాడ, శ్రీరంజని (జూనియర్) రాజశ్రీ, సురభి బాలసరస్వతి.

సాగర్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

మరియు శ్రీ ప్రభాత్- నిజామాబాద్

తదుపరి మార్పు: లక్ష్మి- వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

భగవసృష్టి, భగవత్ పాలన పరువుప్రతిష్టల మధ్య పతనం చెందుతుంది:

ఈ సత్యాన్ని చూడండి!

దర్శకత్వం: నమ్మాళ్వార్. సంగీతం: మల్లీశ్వరరావు.

తా॥ కృష్ణకుమారి, జయంతి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య, మిక్కిలినేని, సత్యనారాయణ.

ప్యాలెస్ అలంకార్ మార్కండేయ

హైదరాబాద్ సికింద్రాబాద్. వరంగల్.

అన్ని థియేటర్లలో నేడు 4 ఆటలు:

ఉ॥ 12-15, 3-15, 6-15, 9-30,

రేపటి నుండి 3 ఆటలు:

ఆటల సమయంలో అడ్వాన్స్ బుకింగ్.

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

13 వ వారం

కడుపుబ్బ నవ్వించు ఉత్తమగాఢ చిత్రం

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుశాంతోలె.

దర్శకత్వం: కె.శంకర్. సంగీతం: రవి.

రాయల్- హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రణయసన్నివేశములు సంగీతం, హాస్యరసము వినోదవంతమైన చిత్రం

ఉత్తమ చిత్రా వారి

బిన్ బాదల్ బర్సాత్

తా: బిశ్వజిత్, ఆషాపారిఖ్, నిషి, దేవకిషన్, మహమూద్.

దర్శకత్వం: జ్యోతిస్వరూప్. సంగీతం: హేమంత్‌కుమార్. పాటలు: షకీల్.

ఒకేసారి విడుదల:

జమ్‌ఖుద్ మహల్ (పూర్తి ఏర్ కండిషన్డు థియేటర్) హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

జమ్‌ఖుద్‌లో ఉ॥ 10-30 నుండి 12-30 మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

ఉత్తర సరిహద్దు, కాంగోలలో ఘనతర సేవకు ప్రశంసలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3

ఉత్తర సరిహద్దులలోను, కాంగోలోను యుద్ధచర్యలు జరుగుతున్న సందర్భంలో భూ సైనిక సిబ్బంది వ్రాధాని నుంచి రక్షణ మంత్రికి అందిన అధికార ప్రకటనలలో భూ సైన్యం తాయారుకు 39 మంది ఆఫీసర్లు, అదర్ రాంక్సు వారిని, వారుచేసిన సేవను ప్రశంసిస్తూ పేర్కొనటం జరిగింది.

భారతదేశపు గెజిట్ లో వారి పేర్లను ప్రచురించటానికి అనుమతిస్తూ రాష్ట్రపతి ఉత్తరవులు జారీచేశారు రక్షణ మంత్రిత్వశాఖ ఈ రోజున జారీ చేసిన పత్రికా ప్రకటనలో యీ విషయం తెలుపబడింది.

అలా పేర్కొనబడిన వారిలో మద్రాసు రెజిమెంటుకు చెందిన 2542724 లాన్స్ నాయక్ బాలసుబ్రహ్మణ్యం, 2547757 సిపాయ్ ఐ సూర్యారావు, 2547426 సిపాయ్ రామస్వామిగూడా వున్నారు.

4 వ సంయుక్త వారం

విజై కుమార్ పిక్చర్స్ వారి:

మహావీర్ భీమసేన్

(సంపూర్ణ మహాభారతము) (తెలుగు)

రహత్- ముషీరాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

—ఈస్టు ఇండియా విడుదల.

ఇండియాలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి:

అంతర్జాతీయ పరిశీలక బృందం ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 3

భారతదేశ అభివృద్ధికృషిలో చిన్న ఆధునిక ఫ్యాక్టరీలకు మంచిభవిష్యత్తు వున్నదనీ. అందునిమిత్తం వ్యవస్థా సంబంధమైన ఏర్పాట్లు జరిగాయనీ, భవిష్యత్ ప్రణాళికల అంతర్జాతీయ పరిశీలనాబృందం తమనివేదికలో పేర్కొన్నారు.

ఈ బృందం ఏడాది పాటు మన దేశంలో క్షేత్రపరిశీలనలు జరిపి, చిన్న తరహా పారిశ్రామికులతోనూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులతోనూ సంప్రతింపులు జరిపి, రూపొందిన నివేదికను గతవారం కేంద్రప్రభుత్వానికి సమర్పించింది.

ఆ బృందం సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వాటిపైన నిర్ణయాలు త్వరలోనే వెలువడగలవు.

చిన్నతరహా పరిశ్రమలవిషయంలో ఈ క్రిందివాన్లు అంశాలను ఈ బృందం సమగ్రముగా పరిశీలించింది.

1. చిన్న యూనిట్ల అభివర్ధిపద్ధతులు, ఆయూనిట్ల పోటీ శక్తి, 2. చిన్నతరహా పరిశ్రమల గ్రామ ప్రాంతాల విస్తరణ ఆర్థికముగా ఎంత వరకూ లాభదాయకం, 3. స్వయం పోషక ప్రాతిపదికపై చిన్నతరహా యూనిట్ల అభివృద్ధికి అడ్డుతగులుతున్న సమస్యలు, 4. చిన్నతరహా పరిశ్రమల సహాయక విధానాలు, కార్యక్రమాలు.

ఆ బృందంచేసిన సిఫార్సులు రెండు రకాలుకింద విభజించవచ్చు. 1.మూల విధానం సర్దుబాట్లు అవసరమైనవి, 2. కేంద్ర చిన్నతరహా పరిశ్రమల సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాల పరిశ్రమల శాఖలను పటిష్టం చేసేవిషయం.

సెప్టెంబరునుండి విడిగా ప్రణాళికాశాఖ ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 3

రాష్ట్రంలో ప్రణాళికా యంత్రాంగాన్ని పటిష్టం చేసే ఉద్దేశంతో, ప్రస్తుత ప్రణాళిక, పంచాయతీ రాజ్య శాఖను విభజించి, సచివాలయంలో 1963 సెప్టెంబరు మొదటి తేదీనుంచి ప్రత్యేకంగా ప్రణాళికా శాఖను ఏర్పాటు చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

కొత్తగా ఏర్పాడే ఈ శాఖలో ఎకనమిక్సు విభాగం, సాధన సంపత్తుల విభాగం, విణాళికా విభాగం ఎవాలయేషన్ విభాగము అనునాల్గు విభాగాలుంటాయి.

విభజనానంతరం యీ రెండు శాఖలు విడివిడిగా "ప్రణాళికాశాఖ" "పంచాయతీరాజ్ శాఖ"లుగా పిలువబడుతాయి.

ప్రణాళికాశాఖ కార్యదర్శి అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గాను పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి పంచాయతీరాజ్ కమీషనరుగాను వ్యవహరిస్తారు.

ప్రణాళిక, పంచాయతీరాజ్యశాఖలో ప్రస్తుతం భాగంగాఉన్న ప్లానింగ్ విభాగంలోని పదవులనూ, ఆర్థికగణాంక శాఖలో ఉన్న ప్లానింగ్ విభాగములోని పదవులను సెప్టెంబరు 1వ తేదీనుంచి ప్రణాళికశాఖకు మార్చడం జరుగుతుంది. ఆర్థిక గణాంకశాఖలోని ప్లానింగు విభాగంలో మిగులు పదవులను అదే తేదీనుంచి రద్దుచేయడం జరుగుతుంది. సెప్టెంబరు 1వ తేదీనుంచి పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి పదవిని ఏర్పాటు చేయడానికి మంజూరీ లభించింది. యీ ఉద్యోగం తాత్కాలికంగా ఒక సంవత్సరం వరకు ఉంటుంది.

ఈ పదవిలో నియమించబడే అధికారినిబట్టి యీ ఉద్యోగం సీనియర్ టైం స్కేలులోగానీ, ఐ. ఎ. యస్. సెలక్షన్ గ్రేడులోగానీ ఉంటుంది. యీ రాష్ట్రంయొక్క ఐ. ఎ. యస్. కేడర్‌లో తాత్కాలిక అదనపు పదవిగా దీనిని పరిగణించడం జరుగుతుంది.

డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్ల సీనియరు పదవులలో ప్రస్తుతానికి రెండు పదవులను భర్తీ చేయడం జరుగుతుంది. మిగతా పదవులలో నియామక అవసరాన్ని గూర్చి 6 మాసాల తర్వాత పరిశీలించడం జరుగుతుంది. ఆర్థిక గణాంకశాఖ, కొత్తగా ఏర్పడే ప్రణాళికా శాఖ పరిపాలనా నిర్వహణలో ఉంటుంది.

డాంగేతో రష్యా అధినాయకుల మంతనాలు

మాస్కో, ఆగస్టు 3

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం అధ్యక్షుడు లియోనిడ్ బ్రెజ్‌నేవ్, కార్యదర్శి శ్రీ బోరిస్ పొనొమారెవ్ నిన్న భారత కమ్యూనిస్టు నాయకుడు శ్రీపాద అమృత డాంగేను కలుసుకున్నారు.

శ్రీ డాంగేతో "మైత్రీ చర్చ" జరిపినారనీ టాస్ ప్రకటించింది.

మార్కండేయ శర్మ, శ్రీవాత్సవల గ్రంథాలకు బహుమతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 3

కొత్తగా అక్షరాస్యులైన వారికి గ్రంథాల తయారీ పథకం క్రింద నిర్వహించిన నవమ గ్రంథరచన పోటీలో వివిధ భాషలకు చెందిన 24 మంది రచయితలకు బహుమతులు యివ్వబడినవి.

తెలుగు, అస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళము. మరాఠీ, ఒరియా, పంజాబీ, తమిళం, ఉర్దూ, భాషలలోని గ్రంథాలకు బహుమతులు లభించాయి.

తెలుగులో శ్రీ ఆకెళ్ళ మార్కండేయ శర్మ రచించిన "వాడవాడలా విద్యుత్తు" వ్రాతప్రతికీ, శ్రీ యండమూరి సత్యనారాయణ (శ్రీవాత్సవ) రచించిన "టెలివిజన్ కథ" వ్రాతప్రతికీ బహుమతులు లభించాయి. బహుమతి మొత్తం రు. 500.

శ్రీ ఆకెళ్ళ మార్కండేయ శర్మ కాకినాడలోని పి. ఆర్. గవర్నమెంటు హయ్యర్ సెకండరీ స్కూలులో విజ్ఞానశాస్త్ర అధ్యాపకులు. శ్రీ యండమూరి సత్యనారాయణ ఆకాశవాణి విజయవాడ కేంద్రములో ప్రోగ్రాము ఎగ్జిక్యూటివు.

హిందీలో యీ క్రింది రచయితలకు బహుమతులు ప్రకటించబడ్డాయి:

హమారా తాజ్: తరుణ్ ఖాయ్ (వారణాసి), హంఏక్ హైం: ధర్మపాల్ శాస్త్రి (ఢిల్లీ), గ్రామ్ ప్రేమి రవీంద్రనాథ్ తాగూర్: వివేక్ భట్టాచార్య, (అసిస్టెంటు ఎడిటరు, "మార్చ్ ఆఫ్ ఇండియా" ఢిల్లీ), బద్లుకి వాప్సి: కృష్ణమురార్జీ త్రిపాఠి, (హైదరాబాద్).

ఇండియాకు రష్యా ఆయుధాల సరఫరాపై అమెరికాకు అధికార వార్త చేరలేదట

వాషింగ్‌టన్, ఆగస్టు 3

కమ్యూనిస్టు చైనా దళాలకు వ్యతిరేకంగా స్వరక్షణ కోసం ఇండియాకు సోవియట్ యూనియన్ సైనిక పరికరాలు సరఫరా చేయగలదన్న విషయాన్ని ధృవపరిచే అధికార వార్త ఏదీ తమ వద్ద లేదని అమెరికా విదేశాంగ శాఖ నిన్న పేర్కొన్నది.

ఇండియాకు అమెరికా సైనిక సహాయం విషయాన్ని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ప్రస్తావిస్తూ, ఇండియా రక్షణ అవసరాలు తీరుతున్నందుకు తమకు సంతృప్తి కరంగా ఉందని ఈ ఆయుధాలను భారత రక్షణకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన చెప్పారు.

ప్రత్యేక నైపుణ్యం లేకుండా బ్రిటన్‌కు వలస వెళ్ళేవారికి అనుమతి

లండన్, ఆగస్టు 3

ఉద్యోగములుగాని, ప్రత్యేక నైపుణ్యము గానీ లేకుండా బ్రిటన్‌కు వెళ్ళడానికి అనుమతించ వలసినదిగా దరఖాస్తుచేస్తే కామన్ వెల్తుపౌరులకు అనుమతిపత్రాలను ఇచ్చేపద్ధతి ప్రాతిపదికను బ్రిటిష్ ప్రభుత్వము సవరించనున్నది.

ఇట్టి దరఖాస్తుదారులకు ఇవ్వడానికి ఉండే మొత్తము అనుమతి పత్రాలలో నాలుగోవంతుకు మించి కామన్ వెల్తులోని ఏదేశానికీ లభించవు.

దుబ్బాక ఉన్నత పాఠశాల ఎన్నికలు

దుబ్బాక, ఆగస్టు 3

దుబ్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు:-

కె. బాలబ్రహ్మయ్య (అధ్యక్షుడు), ఇ. జగన్నాథం (ఉపాధ్యక్షుడు), ఐ. బాలయ్య (కార్యదర్శి), ఎ. వి. బాలేశం (సహాయ కార్యదర్శి), వి. వెంకటయ్య (కోశాధికారి), ఐ. బాలయ్య (క్రీడా కార్యదర్శి).

రీయూనియన్ దీవిలో భారత దేశపు కాన్సిల్ జనరల్

న్యూఢిల్లీ, ఆగస్టు 3

తనానా దీవిలో భారత రాయబారిగా వున్న శ్రీ కెళేరిపురం గోపాలకృష్ణన్ రామ్‌చందన్‌ను రీయూనియన్ దీవిలో కాన్సిల్ జనరల్‌గా గూడా నియమించటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

మలేసియా చర్చల వైఫల్యానికి బ్రిటన్ యత్నిస్తున్నదట: ఇండోనీషియా దూషణం

మనిలా, ఆగస్టు 3

మలేసియా సమాఖ్య నిర్మాణానికయి ప్రస్తుతము జరుగుతున్న ఆగ్నేయాసియా శిఖరాగ్రచర్చలను విఫలం చేయడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని ఇండోనీషియా దూషించింది.

బోర్నియో ప్రాంతాలలో స్వయం నిర్ణయాధికారానికి సంబంధించి మ్మలయా - ఇండోనీషియా మధ్య వాదాపు ఒప్పందం కుదురుతున్న సందర్భంలో బ్రిటిష్ రెండు పథకాలను ప్రచురించి కార్యక్రమానికి అవరోధం కలిగించిందని ఇండోనీషియా విదేశాంగమంత్రి విలేఖరులకు చెప్పారు.

కడెం మాధ్యమిక పాఠశాలలో వనమహోత్సవం

కడెం, ఆగస్టు 3

జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల కడెం, తాలూకా ఖానాపురం, జిల్లా ఆదిలాబాద్‌లో వనమహోత్సవం జరిగింది. పాఠశాల ఆవరణలో అటవీ శాఖవారి సహకారముతో వనమహోత్సవము జులై 31 న జరిగింది. అటవీ శాఖవారు 50 నీలిగిరి మొక్కలు ఇచ్చిరి. వాటిని పాఠశాల ఆవరణములో ప్రాజెక్టు ఇంజనీర్లచే ఇతర సిబ్బందిచే నాటబడినవి.

వికలాంగులకు స్కాలర్ షిప్పులు

దరఖాస్తుల గడువు తేదీ పొడిగింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 3

గుడ్డి, చెవిటి, వికలాంగులైన విద్యార్థులకు 1963-64 విద్యా సంవత్సరంలో స్కాలర్ షిప్పులను మంజూరుచేయటానికిగాను రాష్ట్ర ప్రభుత్వాల తాలూకుస ఘసంక్షేమం లేదా విద్యాశాఖల ప్రధాన కార్యాలయాలకు దరఖాస్తులను పంపవలసిన ఆఖరు తేదీనిభారత ప్రభుత్వం 1963 ఆగస్టు 15వరకు పొడిగించింది.

వైదిక ధర్మప్రచార సప్తాహం

హైద్రాబాద్, ఆగస్టు 3

నగర వైదిక ధర్మప్రచార సమితి ఆధ్వర్యమున ఆగస్టు 5వ తేదీ వరకు రాజా ప్రకాశ్‌గిర్ జీకోటిలో యజుర్వేద యజ్ఞము జరుగుచున్నది. పండిత జగదీశచంద్రశాస్త్రిచే ఉపదేశము జరుగుతుంది.

ఉదయము 7 నుండి 9 వరకు యజ్ఞము పుపన్యాసములు. సాయంత్రం 6నుండి యజ్ఞము. జనలు యజుర్వేదములపై పుపన్యాసములు జరుగును.

సాహస, వీర, శృంగార కృత్యాలలో జంటనగరాలను మురిపించుటకు

త్వరలో వస్తున్నాడు

మద్రాస్ సినీ లేబొరేటరీ వారి:

నరాంతకుడు

(తెలుగు)

దర్శకత్వం: రామన్న.

నటవర్గం:- ఇ. వి. సరోజ, కుచలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం

ఇండియా- స్వీడన్‌లలో ఆఫ్ఘాన్ ప్రతినిధి వర్గం పర్యటన

కాబుల్, ఆగస్టు 3

అఫ్ఘాన్ ప్రతినిధి వర్గం ఒకటి ఇండియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్, స్వీడన్ వంటి కొన్ని దేశాలు పర్యటించనున్నది. ఆయాదేశాల రాజకీయపార్టీ వ్యవస్థలను, పరిపాలనా యంత్రాంగాన్ని ఈ ప్రతినిధి వర్గం పరిశీలిస్తుందని ప్రధానమంత్రి యూసఫ్ చెప్పారు.

అఫ్ఘనిస్తాన్‌లో రాజకీయ పార్టీల ఏర్పాటుకు ప్రస్తుతం పరిశీలనలోఉన్న రాజ్యాంగాన్ని సిద్ధం చేసుకోవడానికి అట్టి సమాచారాన్ని వినియోగించబడుతుందని తెల్పారు.

పక్షిశాస్త్ర సర్వేక్షణ సదస్సు

హైదరాబాదు, ఆగస్టు 3

పరిశీలన కార్యక్రమం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1962సంవత్సరపు ఆడిట్ రిపోర్టును 1960-61 సంవత్సరపు అప్రోప్రియేషన్ అకౌంటులనూ, పరిశీలించటకు 1963-64 సంవత్సరపు పబ్లిక్ అకౌంట్ల సంఘం హైదరాబాదులోని విధానసభా భవనాలలోని కమిటీ గదిలో ఉదయము 10-30 గంటలకు సమావేశమవుతుంది. 13 ఆగస్టు 1963: పారిశ్రామిక అభివృద్ధి శాఖ, 14 ఆగస్టు 1963: ఆరోగ్య, గృహనిర్మాణ, మున్సిపల్ పరిపాలనా శాఖ.

తంతితపాలా శాఖ: ఆంధ్రా సర్కిల్

ఈ సర్కిల్ యొక్క దిగువ నుదాహరించిన యూనిట్లలో పోస్టుమన్ మరియు విలేజ్ పోస్టుమన్ వేతనం: రు. 75-1-85-ఇబి-2-95 మరియు అలవెన్సులు) పదవులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పదవులు ఖాయపరుచబడును.

వయస్సు: పరీక్ష తేదీకి 18 సం॥ నిండియు 23 సం॥ నిండని వయస్సు వుండవలెను. నిమ్నజాతులు, కొండ తరగతులకు 5 సం॥ గరిష్ఠ వయః పరిమితి సడలింపబడును. మాజీ సర్వీసు వ్యక్తులకు, మాజీ సెన్సస్ స్టాఫ్ కేంద్ర ప్రభుత్వమునందు పని లభించబడిన ఉద్యోగులు మున్నగు వారికి కొంత గరిష్ఠ వయః పరిమితి సడలింపబడును.

విద్యాయోగ్యతలు:- మాధ్యమిక పాఠశాల లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను. ఉద్దేశ్యముగల అభ్యర్థులు దరఖాస్తు ఫారములను ఏ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి లేక దిగువ నుదాహరించిన రిక్రూటింగ్ అధికారిని డి 0-25 న. పై. చెల్లించి పొందవచ్చును. రుసుము 25 న. పై. నగదు లేక క్రెడిట్ ద్వారా ఏ పోస్టాఫీసులోనైన చెల్లించి అట్టి రసీదును, దరఖాస్తు ఫారంలోరకు పంపే రిక్విజేషన్ వెంట జతపరచి పంపవలెను. రుసుము మరో విధంగా (అనగా మణియార్డర్ లేక పోస్టేజి స్టాంపులద్వారా) పంపేయెడల అంగీకరించబడదు. దరఖాస్తు ఫారంను పోస్టుద్వారా తెప్పించుకోదలచిన అభ్యర్థులు రిక్విజేషన్ వెంట 4½"×9" సైజులో స్వంత అడ్రసు స్టాంపులతోగల కవరును జతపరుచవలెను. ప్రవేశ రుసుము రు. 2/- (నిమ్నజాతులు, కొండతరగతులకు 50 న. పై) క్రాస్డు ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ద్వారా పూర్తిచేసిన దరఖాస్తు ఫారంవెంట జతపరుచవలెను. అభ్యర్థి పరీక్షకు కూర్చొనుటకు ప్రవేశం యివ్వనియెడల రుసుము వాపసు యివ్వబడును.

సెలక్షన్:- 6-10-1963 ఆదివారం రోజు జరుపబడే పోటీపరీక్ష ద్వారా ఎన్నికజరుగును. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో అందజేయుటకు ఆఖరి తేది. 4-9-63 దరఖాస్తు ఫారమును అభ్యర్థి పరీక్షకు హాజరు కాదలచిన హెడ్ క్వార్టర్స్‌లోని డివిజనల్ సూపరింటెండెంటుకు అడ్రసుచేసి సంబంధించిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో యివ్వవలెను.

ఈ విషయంలో యీ కార్యాలయంద్వారా దరఖాస్తుదారులు ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపకూడదు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారమును ఏ పరిస్థితిలోను పోస్టుమాస్టర్ జనరల్‌కు పంపకూడదు.

ఖాళీల వివరములు

రిక్రూటింగ్ అధికారి (యూనిట్ పేరు) మరియు హెడ్ క్వార్టర్స్	ఖాళీల సంఖ్య: నిమ్నజాతులు	కొండ తరగతులు	రిజర్వు కాని వి
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్			
అనంతపూర్	15	8	—
,, ,, చిత్తూరు	3	3	1
,, ,, కడప	—	5	—
,, ,, ఏలూరు	—	11	—
సీనియర్ ,, గుంటూరు	9	20	—
,, ,, హైదరాబాద్	5	8	10
,, ,, కృష్ణా డివిజన్, చిల్కలపూడి	3	10	—
సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్			
కర్నూల్	3	4	—
,, ,, నెల్లూరు	—	1	—
,, ,, నిజామాబాద్	4	4	—
,, ,, వరంగల్ డివిజన్, హన్మకొండ	11	7	—
	53	76	10

నోటు:- నిమ్నజాతులు, కొండతరగతి అభ్యర్థులు, రిజర్వుకాని ఖాళీలకు కూడా పోటీచేయవచ్చును. DA-XVII(283)/63.

సత్యమే భగవత్స్వరూపం

---మహాత్మాగాంధి

గాంధీ మహాత్ముని చిన్నతనంలో ఆయన హరిశ్చంద్రుని కథ విన్నారు. ఆయన మనస్సుపై అది హత్తుకుపోయింది. ఆ గాథ ఆయన జీవితాన్ని తీర్చిదిద్దింది. సత్యాన్వేషణలో ఆయనకు స్ఫూర్తి ప్రదమైంది.

తన ఆత్మకథలో మహాత్ముడిలా వ్రాశారు.

"ఈ నాటకం....."హరిశ్చంద్ర"....నా హృదయాన్ని ఆకర్షించింది. దాన్ని సందర్శించడానికి విసువులేదు. నాకు అవే స్మృతులు- నేనే ఎన్నో పర్యాయాలు హరిశ్చంద్ర పాత్ర ధరించినట్లు.....ప్రతివారూ హరిశ్చంద్రునివలె సత్యపరాయణులెందుకుకాదు? దివారాత్రాలూ ఈ ప్రశ్నే నా మదిలో మెదిలేది. హరిశ్చంద్రుడు నిలిచిన అగ్నిపరీక్షలన్నింటికీ నిలిచి సత్యానుసరణ కావించాలన్న ఆదర్శమొక్కటే నాకు స్ఫూర్తి నిచ్చింది. హరిశ్చంద్రుని గాథను అక్షరాలా విశ్వసించాను. నాకు హరిశ్చంద్రుడొక సజీవసత్యం. ఈనాడాగాథ చదివినా మునుపటివలె నామనస్సు ఆర్ద్రమౌతుంది; తలుచుకుంటేనే బాష్పాలుస్రవిస్తాయి."

పృథ్వీరాజ్ నటించిన

అపూర్వ లోక్ చిత్రం

హరిశ్చంద్ర తారామతి

తా: జయమాల, బి. ఎన్. వ్యాస్, ఉల్హాస్, తివారీ పాలెన్,

బాబ్లూ

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల

—రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్

Edited Printed published by N Narotham Reddy M A, for the Golkonda publications Ltd. at golkoda printning press Hyderabad A. p.